కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

Regd. No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 327

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 4-3-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మాతెపిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథరచయితామ గుప్త
అమర జ్యోతి పౌడర్స్ మార్కాపురం కర్నూలు జిల్లా

కాంగోలో పని చేసేందుకు కొత్తగా 3 వేల మంది భారత సైనికులు

పంపడానికి ఢిల్లీ సంసిద్ధత: హామర్షెల్డ్‌కు ఝూ వర్తమానం

సమితికి చెందిన ఇతరదళాలపై వాటిని ప్రయోగించే వీల్లేదని పరతు

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, మార్చి 4: కాంగోలో ఐక్యరాజ్యసమితి దళంలో పని చేసేందుకు 3000 మందిగల సైనికదళాన్ని పంపేందుకు భారత్ సమ్మతించింది.

సైన్యాన్ని పంపడానికి భారత ప్రభుత్వం తమ సంసిద్ధతను గత రాత్రి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు తెలియచేస్తూ సైనికులకు రవాణా సదుపాయాలను సమితే సమకూర్చాలని విస్పష్టం చేసిందని ఏ. ఎఫ్. పి. తెలియజేసింది.

రాయిటర్ వార్తాసంస్థ క్రింది విషయాలను తెల్పుతున్నది.

కాంగోలో సాయుధ దళాలు, కాంగోలోని బెల్జియన్ సైనికులు, కాంగోలీలకు సహాయపడుతున్న విదేశీ సైనికులు, సైనికులుగా యెంచబడేవారు- వీరిపై తెప్ప ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వంకలదళాల పటాలాలపై తమ దళాలను పోరులో వినియోగించవలదనే పరతు భారతప్రభుత్వం విధించింది. వారిపై సైనా అవసరమేర్పడితేనూ, సమితి అధికారి మిస్తేనూ ఉపయోగించకలెవని కూడా విశదం చేసింది.

ఐక్యరాజ్య సమితిలో భారత్ శాశ్వతప్రతినిధి శ్రీ పి. ఎస్. ఝూ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు గతిరాత్రి వ్రాసిన లేఖలో భారతప్రభుత్వ నిర్ణయాలు కలవు.

కొన్ని కారణాల రాజకీయ కారణాల వల్ల, తమ దళాలను ఉపసంహరించుకొంటూ వుంటే వాటి స్థానంలో పనిచేసేందుకు భారత్ తమ దళాలను పంపుతున్నదని భావించరాదని కూడా శ్రీ ఝూ తన లేఖలో విస్పష్టం చేశారు.

ఐక్యరాజ్యసమితిని సవాలుచేసే ఏ వర్గాన్నికాని, పక్షం వారినికాని బలపరచేందుకు తమ దళాలను వినియోగించరాదని భారత్ స్పష్టంచెయ్యదలచిందని కూడా ఆయన పేర్కొన్నారు.

"బెల్జియన్ దళాలు ఉపసంహరించబడగానే వాటిసాధనసంపత్తి సమితికి వ్యతిరేకంగా ఏర్పాటూ వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

అంతేకాక బెల్జియనుల ఆయుధాలు వగైరా వివరాలన్నింటిని సేకరించి జాబితాలు తయారుచేసివుంచాలి" అని శ్రీ ఝూ తన లేఖలో స్పష్టంచేసివున్నారు.

రాష్ట్రశాసన సభల అధికారం

న్యూఢిల్లీ, మార్చి 2: కాలుదార్ల వారసత్వాన్ని నిర్మూలిస్తూ ఏకాసనాన్ని అయినా చేసేందుకు రాష్ట్రశాసనసభలు పూర్తిగా అర్హమైనవి, అని న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యం. హజర్ నవీన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

మధ్యప్రదేశ్ కాలుదారీ శాసనంపై అఖిలభారత మహిళల మహాసభ చేసిన ఫిర్యాదుపై శ్రీనవ జోసింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు ఉపమంత్రి పై సమాధానమిచ్చారు.

రు 2 చేబదు లివ్వలేదని కాన్‌స్టేబిల్‌కు కత్తిపోటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: రెండు రూపాయలు అప్పు ఇవ్వనందుకు మొహియుద్దీన్ అనే ఒక పోలీసు కాన్‌స్టబుల్‌ను మజిద్ అనేఅతను కత్తితో పొడిచాడు.

కాన్‌స్టేబిల్ వయస్సు 35 ఏండ్లు. మజిద్ రు 2 అడగగా ఇవ్వలేనని చెప్పాడు. మజిద్ వెళ్లిపోయి వెంటనే ఒక కత్తితో సహా వచ్చి పోలీసును పొడిచాడు. మొహియుద్దీన్‌ను ఈ స్కానియా ఆస్పత్రిలో చేర్చారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

మజిద్ అరెస్టయాడు. దర్యాప్తు సాగుతోంది.

శ్రీ పంత్ ఆరోగ్యం

రాత్రికొంచెం మెరుగైన వైనం

న్యూఢిల్లీ, మార్చి 4: పండిత గోవిందవల్లభ పంత్ తరాత్రి, ఆకస్మికంగా రక్తపోటు, మెదడు గ్రాకడిపారని ఈ ఉదయం 11 గం.ప వైద్యులు ప్రకటించారు.

దేహస్థితిలో క్షీణింపు ఆగిపోయినట్లే గ్రహింపుకు కనిపిస్తున్నదనీ, ఆయన పాక్షికంగా స్పృహ పడటంలేదనీ, అయితే మొత్తం మీద పరిస్థితి విషమంగానే వున్నదనీ వైద్యుల ప్రకటనలో వుంది.

నేడుదయం రాష్ట్రపతి, రక్షణ మంత్రి వచ్చి శ్రీ పంత్‌ని చూసి వెళ్ళారు.

ఆత్మహత్య నేరం కాదు

లండన్, మార్చి 2: నేటినుండి ఆత్మహత్య ఇంగ్లాండ్‌లో శిక్షార్హమైన నేరం కాదు. చెయ్యి ఎండ్లుగా ఆత్మహత్యను శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తున్న చట్టానికి చేసిన సవరణ రెండవ పఠనాన్ని నేడు లార్డ్స్ సభ ఆమోదించింది. ఈ సవరణ "ఇంగ్లీష్" "వెల్స్" చట్టానికి మాత్రమే వర్తిస్తుంది. కాని 'స్కాట్స్' చట్టానికి వర్తించదు.

మైసూరు మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం

ప్రతిపాదనకు శాసనసభ అనుమతి

బెంగుళూరు, మార్చి 3: శ్రీ బి. డి. జట్టి మంత్రివర్గంలో విశ్వాసరాహిత్యం వెల్లడించే ఒక తీర్మానాన్ని ప్రతిపాదించటానికి మైసూరు శాసన సభ నేడు అనుమతి ఇచ్చింది.

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ బి. కె. పుట్ట రామయ్య తీసుకువచ్చిన ఈ తీర్మానంలో మంత్రివర్గం కొన్ని పనులుచేసే, కొన్ని పనులు చేయకో రాష్ట్రానందిన పరిపాలనను లోపభూయిష్టం చేసిందని ఆరోపించబడింది.

మొదట సభాపతి శ్రీ ఎస్. ఎస్. ఆర్. కాంతి ప్రతికూల పక్షాలకు చెందిన కమంది సభ్యులనుంచి ఇటువంటితీర్మానాలు తమకు అందాయనీ, వాటిల్లో శ్రీ పుట్ట రామయ్య తీర్మానం సమగ్రంగా వున్నందువల్ల దానిని సభ ముందు వుంచదలిచామనీ అన్నారు. అంతట శ్రీ పుట్ట రామయ్య నాలుగు పేజీలు వున్న తమతీర్మానాన్ని చదివారు. పిమ్మట సభాపతి ఈ తీర్మానం ప్రతిపాదనకు సభవారు సమ్మతిస్తున్నారేనా అని అడిగారు. చిరమంది సభ్యులు లేచి నిలబడగా, సభవారు ఇందుకు అనుమతించినట్లేనని సభాపతి ప్రకటించారు. అనంతరం సభాపతి ఈ తీర్మాన ప్రతిపాదనకు ఒక తేదీని నిర్ణయించుతామని చెప్పారు.

శ్రీ పుట్టరామయ్య తీర్మానంలోని కొన్ని ముఖ్యాంశాలు: మంత్రివర్గం రాష్ట్రశ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వ్యవహరించటం లేదు. అధికార పక్షంలోని అంతఃకలహాలవల్ల పరిపాలన ఎత్తుపడింది. ఇటువలనే మంత్రివర్గంలోకి మరి కలుగుచిని చేర్చుకొన్నారు. ఇది తమలో నే వ్యతిరేకులైన వారిని కొందరిని తృప్తి పరచటానికి జరిగింది కాని మరొకందుకు కాదు. రాష్ట్ర శ్రేయస్సును మంత్రివర్గం ఖాతరుచేయటం లేదనటానికి ఇదే ప్రబల నిదర్శనం. కాంగ్రెస్ పక్షంలోనే మెజ్జిటిదాకా మంత్రివర్గానికి వ్యతిరేకులైన వారు మంత్రివర్గం పై 29 విధిగ ఆరోపణలు చేశారు. అవినీతి, అసమర్థత, దుష్పరిపాలన, బంధుప్రీతి తాండవిస్తున్నాయన్నారు. ఇంతా చేసి, మంత్రివర్గ విస్తరణలో మళ్లీ అందరూ కలిశారంటే దొంగలంతా చేరి వూళ్ళు పంచుకొంటున్నారన్నమాట. ఈవిధంగా ప్రజాస్వామ్యాన్ని ఒకబూటకం చేసివేశారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన వివిధ సంఘాలలో నూటికి తొంభై పైచిలుకు సభ్యులు అధికారపక్షం వారే. ఇది ప్రజాస్వామ్య పద్ధతులకు పూర్తిగా వ్యతిరేకం.

ఈ మంత్రివర్గం పరిపాలనను ఏ సాయిలో నూ సౌష్ఠవ పరచలేక పోయింది. రెండవ ప్రణాళిక కాలంలో నిరుద్యోగ సమస్యను తృప్తికరంగా పరిష్కరించలేకపోయింది. పరిశ్రమలు నెలకొల్పే విషయంలో స్థానికులను కాదని వెలుపలి వారికి అవకాశాలు ఇస్తోంది. విద్యారంగంలో మంచి ప్రమాణాలు వుంచేటట్లు చేయవలసిన విధిని నిర్వర్తించ లేకపోయింది. సహకార రంగంలో అనేక సంఘాలలో తమపార్టీ వారికి ఆధిక్యత వుంచేటట్లు చేసింది. ప్రజల సొమ్ము దుర్వినియోగ మైనసందర్భాలలో పార్టీప్రయోజనాల దృష్ట్యా నిందితులు శిక్షల పాలు కాకుండా కాపాడింది. న్యాయ నిర్వహణలో కూడా జోక్యం చేసుకొన్న నిదర్శనాలు వున్నాయి. హైకోర్టు నిర్ణయాలను తారుమారుచేసిన సందర్భాలు వున్నాయి.

శాంతి భద్రతల విషయంలో చెప్పనే అక్కర్లేదు. సామాన్య పౌరులకి ప్రాణ విత్తమానాలకు భద్రతలేదన్నదనే భావమే లేకుండా పోయింది. అధికారంలో వున్నవారిని తృప్తిపరిచేందుకు గౌరవనీయులైన పౌరులను పోలీసులు అవమానించి హింసించిన సందర్భాలు వున్నాయి.

ప్రభుత్వోద్యోగాలు ఇవ్వటంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ సిఫారసులను లెక్కచేయటంలేదు.

తమ యీ ఢిల్లీ ప్రయాణంపై ఇంకా చర్చలోకి దిగటానికి వారు నిరాకరించారు.

మార్చి 6 న తిరిగి హైదరాబాదుకు రాగలమనుకుంటున్నామని వారన్నారు.

రాష్ట్రబడ్జెట్ అంచనాలపై శాసన సభలో అయిదురోజులపాటు జరిగిన చర్చలో ప్రతిపక్షాలైన కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీ సభ్యులతో పాటు కొందరు కాంగ్రెసు సభ్యులుకూడా మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరటాన్ని పురస్కరించుకుని ఈ మంత్రులు ఢిల్లీకి విమానంలో కూడా వుడిగా పయనగతి ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

బస్సురిజర్వాణాను జాతీయం చేయటాన్ని గురించి, కొన్ని కొన్ని సహకారసంస్థలకు సభ్యులను నియమించటాన్ని గురించి హైకోర్టు ఇటీవల ఇచ్చి ఉన్న రెండు తీర్పులపై ఈబడ్జెట్ చర్చలో తీవ్ర వాదప్రతివాదాలు జరిగి ఉన్నాయి.

మంత్రివర్గం రాజీనామా చేసి, మంత్రులపై వచ్చిన ఆరోపణలు నిరాధారాలని బుజువు అయ్యేవరకు తిరిగి అధికారం చేబట్టరాదని కమ్యూనిస్టు ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య కోరుతున్నారు.

హైకోర్టు తీర్పువచ్చిన తరువాత రవాణాశాఖమంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు మంత్రిపదవికి రాజీనామా సమర్పించారు. అయితే హైకోర్టు తీర్పును పరిశీలించి ఒక నిర్ణయం తీసుకునేవరకు పదవిలో ఉండవలసినదిగా ముఖ్యమంత్రి కోరిఉన్నారు.

కాంగ్రెసుపార్టీసభ్యుడు, మాజీమంత్రి అయిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో మాట్లాడుతూ పార్టీతో పాటు, ఆమంత్రి పదవులుపలిపోకుండటానికి ఆయన రాజీనామాను వెంటనే ఆమోదించి ఉండవలసిందని సూచించారు.

మంత్రులపై వచ్చిన వివిధ ఆరోపణలను బహిరంగంగా విచారించాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న కోరారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యిటవల ఇక్కడికి వచ్చినప్పుడు, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, పరిపాలనా సంబంధమైన లోటుపాటులను గురించి వచ్చిన ఆరోపణలను పరిశీలించాలని సూచించి ఉన్నారు.

అయితే అధికారపక్షంలో వచ్చిన ఈ చీలిక యథాలాభంగానే ఉండిపోయింది పైగా బడ్జెట్ చర్చలో కొందరు కాంగ్రెసు సభ్యులు మంత్రివర్గంపై బాహాటంగా ఆరోపణలు తెచ్చారు.

ఉల్లిపాయల ఎగుమతి విధానం

బొంబాయి, మార్చి 2: ఉల్లిపాయల ఎగుమతులు విషయంలో, మళ్ళీ వుత్పత్తులు చేసేవరకు ప్రస్తుత విధానాన్నే అనుసరించేందుకు భారతప్రభుత్వం నిశ్చయించింది. అని బొంబాయిలోని ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ నేడు ప్రకటించారు.

బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజు హఠాత్తుగా ఢిల్లీకి ప్రయాణం

మంత్రుల రాజీనామా వ్యవహారంపై నెహ్రూ, సంజీవరెడ్డిగార్లతో చర్చలు

హైదరాబాద్, మార్చి 3: ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ సాయంత్రం హఠాత్తుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. 'రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర రాజకీయ పరిస్థితిని' గురించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లతో చర్చలు జరిపే నిమిత్తం తాము ఢిల్లీకి పోతున్నట్లు వారు చెప్పారు.

భాయీ సాబ్

"మీ చిన్నతనం నుంచి ప్రతి ఉదయం వాహ్యాళి చేయడం అలవాటు వుందన్న మాట? ఈ వాహ్యాళులవల్ల అసలు ప్రయోజనం వున్నదా అనే అనుమానం వేస్తున్నది!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: నిన్న ఉదయం రాజభవన్‌లో హోళీ ఉత్సవాలు జరిగాయి. సాయంత్రం వర్నిరు దంపతులు భారతి నాట్యశాలే కేంద్రం వారి కృష్ణలీల ప్రదర్శన తిలకించారు.

సమితిదళాలకు కాంగో బలాలకు మధ్య కాల్పులు

లియొపాల్డ్‌విల్లే, మార్చి 3: ప్రధాన నౌకాస్థావరమైన బనానావద్ద ఐక్యరాజ్యసమితి తాలూకు సుడాన్ సైన్యాలకు, కాంగోలీ సైన్యాలకు మధ్య నేడు కాల్పులు జరిగాయి.

ఈ స్థావరం, లియొపాల్డ్‌విల్లేకి పశ్చిమంగా సుమారు 300 మైళ్ల దూరంలో ఉంది.

రాజధాని నగరంలో గూడా సమితి కార్యాలయం సిబ్బంది యాథాతథంగా సాయంత్రం 4 గంటలకల్లా పని నిలిపివేశారు. కాంగోలీలలో ఉద్రిక్తత హెచ్చిపోవటంవల్ల రేపు ఉదయంవరకు యిళ్లల్లోనే ఉండిపోవలసినదిగా అధికారులు ఈ సిబ్బందిని కోరారు.

నిరాయుధంచేయ యత్నిస్తే సమితిసేనలపై కాల్పులు

కాంగోసేనకు కసవబూ ఉత్తర్వు

పారిస్, మార్చి 3: సమితి సేన తమ సేనను నిరాయుధం చేయ ప్రయత్నిస్తే కాల్పులు జరపవలసిందిగా తాము తమ సేనకు ఈ తెగువిచ్చినట్లు కాంగో అగ్రనాయకుడు కసవుబూ అన్నారు.

స్థానిక 'లీమాండే' పత్రిక విలేఖరి లియోపాల్డ్‌విల్లేలో కసవుబూను కలుసుకొని మాట్లాడినప్పుడు ఆయన చెప్పినవిషయాలు, ఇవ్వాళ ఆ పత్రికలో ప్రచురించబడినాయి. కసవుబూ ఇట్లా అన్నాడట సమితి నాకు హామీలు ఇచ్చి వున్నప్పటికి మా సేనను నిరాయుధం చేయాలనే పుట్టేశిస్తున్నదను కొంటాను. అందుచేత అటువంటి ప్రయత్నం ఏ మాత్రం జరిగినా కాల్పులు జరపవలసిందని మా సేనకు ఉత్తరువిచ్చాను.

కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్, కసవు ఉత్తరకటాంగా, లులువా బర్గ్‌లలో లుమంబా అనాయాయుల ప్రక్రమణను బలపర్చటం ద్వారా, తన కివ్వబడిన అధికారాలను దుర్వినియోగం చేశారని కూడా కసవుబూ అన్నాడు.

శ్రీ లుమంబా మృతికి బాధ్యతను కూడా కసవుబూ శ్రీ దయాళ్ నెత్తి మీదికి నెట్టాడు. కటాంగాలో నిర్బంధంనుంచి లుమంబా తప్పించుకు పోవటానికి ఆయన తిరిగి అధికారంలో రావటానికి సమితి తోడ్పాటు లేకపోయినట్లయితే ఆయన బ్రతికే వుండేవాడని కసవుబూ అన్నాడు.

'లీమాండే' విలేఖరి శ్రీ దయాళ్‌ను కూడా కలుసుకొని మాట్లాడి, ఆయన చెప్పిన విషయాలను కూడా ఈ పత్రిక ప్రచురించబడినాయి. కసవుబూ ఇట్లా అన్నాడట సమితి నాకు హామీలు ఇచ్చి వున్నప్పటికి మా సేనను నిరాయుధం చేయాలనే పుట్టేశిస్తున్నదను కొంటాను. అందుచేత అటువంటి ప్రయత్నం ఏ మాత్రం జరిగినా కాల్పులు జరపవలసిందని మా సేనకు ఉత్తరువిచ్చాను.

కాంగోలో సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్, కసవు ఉత్తరకటాంగా, లులువా బర్గ్‌లలో లుమంబా అనాయాయుల ప్రక్రమణను బలపర్చటం ద్వారా, తన కివ్వబడిన అధికారాలను దుర్వినియోగం చేశారని కూడా కసవుబూ అన్నాడు.

శ్రీ లుమంబా మృతికి బాధ్యతను కూడా కసవుబూ శ్రీ దయాళ్ నెత్తి మీదికి నెట్టాడు. కటాంగాలో నిర్బంధంనుంచి లుమంబా తప్పించుకు పోవటానికి ఆయన తిరిగి అధికారంలో రావటానికి సమితి తోడ్పాటు లేకపోయి

విజయవాడలో స్టేడియం నిర్మాణం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

పట్టణ అభివృద్ధికి శ్రీ అజిత్‌సింగ్ తీసుకుంటున్న చర్యల ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 3: ఆధునిక సదుపాయాలతో గూడిన ఒక క్రీడాంగణ (స్టేడియమ్) నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ సాయంత్రం శంకుస్థాపన చేశారు.

పదిలక్షల రూపాయలు ఖర్చుకాగల దని అంచనా వేసిన యీక్రీడాంగణాన్ని విజయవాడ పురపాలకసంఘం ప్రత్యేకంగా సేకరించిన 18 ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. ఆరంభంలో ఒకవిభాగాన్ని- పవిలియన్-నిర్మించటానికి 1961-62 బడ్జెట్‌లో రు 2 లక్షలు కేటాయించారు. దీనికి సంబంధించిన పని ఆరు మాసాల్లో ప్రారంభం అవుతుందని పురపాలకసంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్ తెలియజేశారు.

ఈసందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రోడ్లను వెడల్పుచేయటం, కొత్తవంతెనలు నిర్మించటం, మురికివాడలను నిర్మూలించడంలాంటి కార్యక్రమాలద్వారా పట్నంయొక్క సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకోద్యోగి తీసుకున్న చర్యలను ప్రశంసించారు.

ఈపథకాలను విజయవంతం గాఅమలు జరపటానికి ప్రభుత్వం వీలైనంతగా సహకారం చేసుందని ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ అజిత్ సింగ్ ముఖ్యమంత్రికి స్వాగతంచెప్తూ, పట్టణ అభివృద్ధికి సంకల్పించిన వివిధ పథకాలను సమీక్షించారు. కొత్తగా నిర్మించబడిన మూడు నోట్లపుబావులు వచ్చేవీధులలో పని ప్రారంభించినప్పుడు పట్నంలో మంచినీటిదన్నయి పరిస్థితిగూడా బాగుపడుతుంటన్నారు. సీడియువ్యయాన్ని భరించటానికి, పట్నంలో ఇంకా అనేక అభివృద్ధి పథకాలు నిర్వహించటానికి, పురపాలకసంఘానికి నూతన భవనాలను నిర్మించటానికి, ఒక రంగస్థలాన్ని, కేంద్ర గ్రంథాలయాన్ని నెలకొల్పటానికి ప్రభుత్వ విరాళాలతోపాటు ఒకలాటరీని నిర్వహించేందుకు అనుమతించవలసినదిగానూ ప్రత్యేకోద్యోగి అభ్యర్థించారు.

అటలంటే అభిరుచి లేకపోవటానికి కారణం తగిన క్రీడా సౌకర్యాలు లేకపోవటమేనని, ఈ క్రీడాంగణ నిర్మాణంవల్ల యువకులు దైహిక, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ పెంపొందించుకుంటానికి అవకాశం లభిస్తుందనీ శ్రీ అజిత్ సింగ్ అన్నారు.

దాతల పేర్లతో ఈ క్రీడాంగణాన్ని నిర్మించే పథకం వుందనీ, ప్రజలు బహుళంగా విరాళాలు ఇవ్వవలసిందనీ, పెవిలియన్ మొదటి అంతస్తు నిర్మాణానికి (రు 25 వేలు), రు 50 వేలు, ఒక గది ఇచ్చిన వారిపే ఈ క్రీడాంగణం నిర్మింపబడుతుందని శ్రీ అజిత్ సింగ్ వివరిస్తూ రాఫిల్ (లాటరీ) నడిపేందుకు అనుమతించ వలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు. జిల్లా బిలియర్డ్ సంఘం అధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు కూడా ఇదే అర్థించారు.

విరాళాలకోసం ముఖ్యమంత్రి చేసిన అభ్యర్థనకు వెంటనే సభిలో ఫలం పాడినూపింది. శ్రీ తింగిరాల వీరరాఘవయ్య, క్రీడాంగణపు మొదటి అంతస్తుకు కావలసిన రు 25 వేలు విరాళం వాగ్దానంచేశారు. పురవీధులకు సంఘాధికారులు రు 500 లు ఎరాశం ప్రకటించారు. శ్రీయుతులు దిండుమూడి రాజగోపాల్ (రు 200/-), కొల్తా మాధవరావు (రు 51/-), ఎలాది కనకారావు (రు 20/-), వి. కనకం (రు51/-), తిదితిరులు (రు 18/-) విరాళాలు వాగ్దానంచేశారు.

తరువాతి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రాజగోపాల్ వ్యాయామశాలను సందర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాటలేఖరితో ప్రసంగిస్తూ విజయవాడ అభివృద్ధిని గూర్చి చాలా ఆదుర్దాగా వున్నానని అన్నారు. అన్ని సమస్యలలోను నీటిసౌకర్యం విషయం ముందు పరిష్కరించటం కావాలని దీనికి తాము చేయగలిగినంతి సహాయము చేస్తామని అంటూ ఇప్పుడు విజయవాడలో జరుగుతున్న అభివృద్ధి పనులపట్ల తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

ఉత్తమ కథకు, గ్రంథానికిర 116 లు

నవ్యసాహితి సమితి బహుమతులు

హైదరాబాదు, మార్చి 4: 1960 లో వెలువడిన ఉత్తమ సాహిత్యానికి బహుమతులు ఇవ్వబడుతాయని నవ్యసాహితి సమితి ప్రకటించింది.

ఈ గ్రంథం అచ్చులో 50 పుటలకు తగ్గాలి. పాఠకుడికి రెండేసి పుస్తకాలు వి పైజెల్ 15 లోగా సమితికి పంపాలి. ఉత్తమ గ్రంథక రకు రు 116 రొక్కం బహుమానంగా ఇస్తారు.

1961 లో ఉత్తమ కథ వ్రాసిన వారికి కూడా రు 116 బహూకరిస్తారు. ఇందుకు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతి, తెలుగు వార మాస పత్రికలలో ప్రచురితమైనవాటిని పరిశీలనకు తీసుకుంటారు.

ఆంధ్రప్రదేశ్
ఆర్యవైశ్య ఐదవ మహాసభ
11-12 మార్చి 1961 తేదీలలో జనగామలో జరుగును.
మరియు హోళీ ప్రారంభోత్సవము. మహిళాసభ, సాంస్కృతిక సభ, వినోద కార్యక్రమములు జరుగును. వైశ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సభలు జయప్రదము చేయగోరుతాము.
(N.B: జనగాము కొత్త నేట-సికింద్రాబాదు మధ్య రైలుస్టేషన్)
ఆహ్వాన సంఘం.

ప్రకటన

గూడూరు (దక్షిణజిల్లా)లో ఆంధ్రపత్రిక, పత్రిక వారపత్రిక, పాఠకులను వారి స్వంతభాషాభివృద్ధిపై శిక్షణయింపజేసినందుకు శ్రీ బి. కేశవరావులు నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

మీకు
ఎం. ఎస్. రిపేటు
యే రకము యే నిడివిలో కావలసి యున్నా మమ్ము సంప్రదించండి.
RAM KISHAN
M TAL WORKS
(BOMBAY)
76, Banian Rd., Bombay 8.
తంతి: 'Viraindar' ఫోన్: 76660

సినిమా యాక్టర్స్

సినిమాల్లో నటించదల్చుకొనిన, వివరాలు పొందుటకు సబర్బన్ సిండికేట్ (Regd) మద్రాస్-2 కు 75 NP. MO పంపుము. స్త్రీలు, పురుషులు, విద్యార్థులు, ఎల్లరూ కావాలి. 45 మంది పరిచయం పొందనున్నారు. వాల్లోదగి 50 మంది.

ఉద్యోగులు కావాలి

మా తరఫున, 50 మునిసిపల్ నగరములలో పనికి ఏజంట్లు కావాలి. విద్య SSLC లోపు, పైన డిగ్రీవరకు. వయస్సు 18-35. జీతము 'A' క్లాస్ రు 60+40-145. 'B' క్లాస్ రు 50+35-130. అభ్యర్థులు సబర్బన్ సిండికేట్, మద్రాసు-2 కు రు 2 M.O పంపి రూల్స్ పొందాలి. మద్రాస్ ఇంటర్ వ్యూచార్జీ లివ్వబడును.

కావలెను

చిన్న మోటార్లను నేర్పుగా మరామత్తు చేయగల ఒక ఎలెక్ట్రిషియను, ఒక నేర్పుగల రిఫ్రిజిరేషన్ మెకానిక్, కావలెను. వెంటనే ది దక్కన్ ఇంజనీరింగ & రిఫ్రిజిరేషన్ కంపెనీ, 188, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ వారికి వ్రాయగోరడమైనది.

స్మాల్ కాజెస్ కోర్టు, మద్రాసు

వ్యాజ్యము నెం. 7415/1960

వాది-ఎ.సి. రాఘవులు చెట్టి & కో.
ప్రతివాది-పెసల వెంకటరత్నం చెట్టి, వెంకటగిరి టౌన్.

రు. 1279-05 లను వసూలుచేసికొనుటకు దావాలైన పై దావా ప్రతివాది ప్రత్యుత్తరమునకును అఖరు విచారణకు స్మాల్ కాజెస్ చీఫ్ కోర్టులో 15-3-61వ తారీఖునకు వాయిదా వేయబడినది.

వి. వెంకట శేషయ్య, వాది వకీలు.

నెల్లూరు సబ్ కోర్టులో

S. C. No.232/1960

వాది: సూరిశెట్టి రంగయ్య.
ప్రతివాది: D.V.M. Ezepiel Guard Guntakal. ప్రతివాదికి దావాకోటీసు యీ నెంబరును ప్రోకోటీసుబట్టి వాది నీమీద దావా దాఖలు చేశాయున్నాడు. గాన నీకుమైనా ఆక్షేపణ లున్న యెడల నే 13-3-1961 దిన మగలు 11 ఘంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుగుకొనేది.

వి.వి. నరసింహారావు, వాదిఅడ్వకేటు.

మాడియస్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి 9వ నెంబరు ప్రకటన రేపు ఆదివారం ప్రకటింపబడును.

తెనాలి మునిసిపాలిటీ

తే. 26-11-1960 లేఖనల (I. S) నెం. 1192 M.A. గల ప్రభుత్వ ఉత్తర్వులో నిర్ణయింపబడిన అర్హతగల స్థానిక్తులనుండి తెనాలి మునిసిపాలిటీలో బేక్ ఫ్లాగింగ్ పర్యవేక్షకు & డ్రాఫ్సుమన్‌గా నియమింపబడుటకు దరఖాస్తులు ది 15-3-61 లేదీలోగా మునిసిపల్ కమిషనరు, తెనాలికి పంపగోరడమైనది. సరిగ పూర్తులు తాత్కాలికము. వై. యల్. కాంతారావు, కమిషనరు.

మునిసిపల్ ఆఫీసు, తెనాలి.

మున్సిపల్ అకౌంటు కోడులోని 177వ అర్టికల్ క్రింద రేపల్లె మున్సిపల్ కమిషనరువారి

ప్రకటన

1961-62 ఆర్థిక సంవత్సరమునకు మార్కెట్లు, బస్సుస్టాండులు, కబేళాలు బండ్లదోడ్లు వగైరాలలో రుసుములు వసూలుచేయు హక్కుకు ది 7-3-61 వ తేదీ ఉదయం 8-30 గంటకు మరియు అవసరమైనచో తిరువాతి రోజులలోను రేపల్లె మున్సిపల్ కమిషనరు లేక వారి అధికారము పొందిన వ్యక్తిచే బహిరంగముగా వేలం వేయబడును. పాటల నిబంధనలు, తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో రేపల్లె మున్సిపల్ ఆఫీసులో పొందవచ్చును.

(సం) కె. శ్రీపతి,
మున్సిపల్ కమిషనరు, రేపల్లె.

తెండరు నోటీసు

ఈ దిగువ కనపరచిన పనులు చేయుటకు జమ్మలమడుగు పంచాయితి ఆఫీసులో 61 నం. సూర్యిసెల 15 తేదీ బుధవారం పొదయము 10 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకు సీలు వేసిన టెండర్లు పంచాయితి ఎగిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, లేక వారి పుత్రిర్యు పొందినవారిచేగాని తీసికొనబడును. సదరు టెండర్లు అదేరోజు సా॥ 5-30 గంటలకు పంచాయితి ఆఫీసులో తెరువబడును. ఆయా పనులకు ఎగురుగా కనపరచిన ధరావతు చెల్లించి రసీదుతోటి టెండరు పెట్టవలయును. వివరములు పంచాయితీ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

పనివివరము: (1) 5 వార్డులో పాలెం వాండ్లు బావిని గిలకబావిగా తయారు చేయుట
ఎస్టిమేటు మొత్తం: రు. 2000/-
ధరావతు: రు. 100/-
పని వివరము: (2) 8వార్డు చాకలవాండ్ల సందుకు రాతి చప్పట్లు వేయుట.
ఎస్టిమేటు మొత్తం: రు. 800/-
ధరావతు; రు. 40/-
పనివివరము: (3) మార్కెటులో బావికి కొండ కొట్టించుట.
ఎస్టిమేటు మొత్తం: రు. 1450/-
ధరావతు: రు. 75/-
పనివివరములు: (4) ఈ పంచాయితికి సంబంధిన ఎద్దు తేది 20.3.61 వేలము వేయబడును
దరావతు: రు. 100/-

(సం) యం. నారాయణరెడ్డి,
కార్యనిర్వాహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ హెచ్. ఆర్. & సి. ఇ. (పరిపాలన) శాఖ

కమీషనరువారి కార్యాలయము, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం M. A. 2/61 Jdl/Misc 1-2-61.

మద్రాసు హెచ్. ఆర్. & సి. ఇ. చట్టము ఆక్టు 19 ఆఫ్ 1951 లోని 29(1) సెక్షన్ యొక్క నిబంధనల ప్రకారము నోటీసు.

కడపజిల్లా, కడపతాలూకా, పుష్పగిరి గ్రామంలోని శ్రీ పుష్పగిరి మఠము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు సదరు మఠమునకు చెందిన క్రింది షెడ్యూలులో వివరింపబడిన కర్నూలజిల్లా, కోటపాడు గ్రామంలోవుంటున్న ఎస్. నెం. 79/A, 79/B సర్వేనెంబర్ల 16.51 యకరములు వి స్తీర్ణంగల భూమిని అంతరంగిక సంప్రదింపులద్వారా శ్రీ ఎ. సుబ్బారెడ్డికి 25 యేండ్లు యిజారాకు యిచ్చుటకై అనుమతిగోరుచూ దరఖాస్తు చేసియున్నారుగాన, సదరువిషయములో ఆసక్తిగలవారు తమకు యిజారా విషయమైగల ఆక్షేపణలు గాని, సలహాలనుగాని 10-3-61 తేదీన గాని లేక అంతకు ముందుగాగాని పై కార్యాలయమునకు చేరునట్లు పంపగోరడమైనది.

షెడ్యూలు:

(ఎ) చేయదలపిన వ్యవహారముయొక్క స్వభావము: అంతరంగిక సంప్రదింపులద్వారా 25 యేండ్లకు మఠము భూమిని శ్రీ ఎ. సుబ్బారెడ్డికి యిజారాకు యిచ్చుట.

(బి) పై వ్యవహారమునకు చెందిన ఆస్తులయొక్క పూర్తి వివరములు:—సర్వే నెంబరు, విస్తీర్ణము వగైరాలు.

ఆస్తులువున్న జిల్లా, తాలూకా గ్రామం పేరు.	సర్వే నెం.	విస్తీర్ణం	హద్దులు
కోటపాడు గ్రామం, కర్నూలు జిల్లా, కర్నూలు తాలూకా	79/ఎ	యం॥ నెం॥ 8—95	ఉ॥ వంకదారి వాగి తెట్టి భూమి. ఎస్. నెం. 68 ఎ. తూ॥ 412 కాల్వ. దక్షి॥ ఎస్. నెం: 78 దక్షి॥ జంగం నాగభూషణం భూమి 80 A
	79/బి	7—56	పశ్చి॥ కాల్వ. తూ॥ బి. రామిరెడ్డి పొలము
	మొత్తము	16—51	దక్షి॥ ఐ. ఎరుకలరెడ్డి పొలము. దక్షి 80 బి. జంగం నాగభూషణమ్మ పొలము.

(సి) పై వ్యవహారమునకు చెందిన భూమిపై తనఖాలు, తాకట్టులు [illegible]

(డి) పై వ్యవహారము యిజారా కిచ్చుటయే అయినచో మఠమునకు రాగల ఆదాయము: మొదటి 10 యేండ్లు కౌలుకు సాలునకు 20 బస్తాలవంతును, అటుపైన 15 యేండ్లకు పొలానకు 25 బస్తాలవంతున యిచ్చేటట్లున్న, పై మెరక భూమిని పల్లపు భూమిగా మార్చుటకు యిజారాదారు రు 5000 ఖర్చుపెట్టవలయునని యమతులు.

కమీషనరు.

శ్రీరంగం

పర్డిపై మాస్టువల్ ఆరస్ విజయం

ఆసియా మండలం చెస్ పోటీ

మద్రాసు, మార్చి 2: నేటి సాయంకాలం ఎస్ప్లనేడ్‌లోని పై. ఎమ్. సి. ఏలో జరిగిన ఆసియా మండలం చతురంగం ఫైనలు మొదటి గేములో భారత ఛాంపియన్ శ్రీ మాస్టువల్ ఆరస్ ఆస్ట్రేలియా ఆటగాడు శ్రీ పర్డీని 44 ఎత్తులలో ఓడించివేశారు.

మద్రాసులోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ప్రథమ కార్యదర్శి శ్రీ ఫార్స్టర్ ఈ పోటీలకు ప్రారంభోత్సవం జరిపారు.

ఆటగాళ్ళవద్ద పెద్ద డిమాన్ స్ట్రేషన్ బోర్డు పెట్టవలసిందువల్ల చతురంగ అభిమానులు చాలామంది ఆటను ఎత్తుకుఎత్తు చొప్పున గ్రహించకలిగారు.

పోటీలకుముందు శ్రీ ఏ. ఎన్. పరశురామ్ సదస్యులకు స్వాగతంచెప్పారు.

ప్రభాకర్ పై పళని గెలుపు

ఆంధ్రటెన్నిస్‌పోటీల ఫలితాలు

విజయనగరం, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ టోర్నమెంటులో ప్రాథమికఘట్టం పోటీలు పూర్తి అయి క్వార్టర్ ఫైనల్సుఘట్టం చేరినది.

నేటి ఉదయం జరిగిన పురుషుల సింగిల్స్ పోటీలలో శ్రీ జె. పళని (ఆర్మీ) శ్రీ జె. ప్రభాకర్‌ను (మద్రాసు) 7-5, 6-8 గేములతోను, సి. రామచంద్రరావు, శ్రీ సి. సుదర్శన్‌ను 6-7, 6-1, 6-2 గేములతోను, శ్రీ వెంకట్ (ఆర్డ) శ్రీ పి.రాజ్ అక్బర్‌ను 12-10, 7-5 గేములతోను ఓడించారు.

శ్రీ సి. సుందరరావు, శ్రీ కె. గురుబాబురావుపై 6-5, 6-2 గేములతో గెలుపొందారు.

డబుల్స్ పోటీలో శ్రీ ముద్దా కృష్ణారావు, శ్రీ ఏ. కోహినూరలు శ్రీ ప్రసాదరావు, శ్రీ రమణరావుగారలను 6-0, 6-4 గేములతో ఓడించారు.

నిన్న సాయంకాలం జరిగిన న్యూచీల ఫలితాలిచ్చి:

(మొదట పేర్కొన్నవారు గెలుపొందినట్లు:

జాతీయ హాకీ

మరిరెండు మ్యాచీల ఫలితాలు

హైదరాబాద్, మార్చి 2: నిన్న సాయంకాలం స్థానిక పోలీసు గ్రౌండ్‌లో జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో మరి రెండు రెండవ రవుండ్ మ్యాచీలు జరిగినవి.

మొదటి పోటీలో ఢిల్లీ, పాటియాలాపై ఒకటిన గోలుతో గెలుపొందింది.

అద్యంతం రసవత్తరంగా సాగిన ఈ మ్యాచిలో గెలుపొందిన జట్టులో హర్బాన్స్ సింగ్ (బెస్ట్ రైట్) ప్రతిభావంతంగా ఆడినారు.

రెండవ పోటీలో మధ్య భారత్ విదర్భను 2—1 గోలులో ఓడించింది.

ఆంధ్రఫుట్‌బాల్ జట్టుకు పోర్చుగీసు హం

శాసనసభలో సూచన

హైదరాబాద్, మార్చి 1: భారత ఫుట్‌బాల్ రంగంలో పెక్కు విజయాలు సాధించిన పోలీసు జట్టుకు ప్రోత్సాహ ప్రోద్బలాలివ్వడంగురించి నేడు ఆంధ్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రస్తావించారు.

పోలీసు ఫుట్‌బాల్ ఆటగాళ్ళకు ఆటు ఉద్యోగ నిర్వహణలోను, ఇటు ఆట ప్రోత్సాహం చేసుకొనడంలోను సాధ్యమైన సదుపాయాలన్నీ యివ్వబడుతున్నవని, ప్రోమోషన్‌లు యిచ్చేటప్పుడు వారి సేవ ఇత్యాది విషయాలు గమనించబడుతున్నవని అంతరంగిక శాఖా మంత్రి శ్రీ ఎన్. నరసింహారావు శ్రీ పి. పార్థసారథి (కాంగ్రెస్), శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్‌ల ప్రశ్నలకు జవాబిస్తూ పేర్కొన్నారు.

ప్రోమోషన్లు విషయంలో పోలీసు ఫుట్‌బాల్ టీము సభ్యుల సంగతి ముందు చూడాలని శ్రీ కొండయ్యచౌదరి (స్వతంత్ర) అన్నారు.

ఫుట్‌బాల్ ఫైనలులో ఆంధ్ర

తపాలా పనివారల క్రీడోత్సవ ఫలితాలు

బెంగుళూరు, మార్చి 1: అఖిల భారత తంతి తపాలాశాఖ పనివారల అటల పోటీలలో ఆంధ్ర ఫుట్‌బాల్ టీము పశ్చిమ బెంగాల్—అస్సాం ప్రాంత జట్టును, మైసూరు—మద్రాసు,పంజాబ్—ఢిల్లీ ప్రాంత జట్టును వోడించి ఫైనల్సు చేరుకున్నవి.

పోటీ మ్యాచీలో ఢిల్లీ—పంజాబ్ టీము ఆంధ్రను 2—1 గోలులో వోడించింది.

వాలీబాల్ సెమి ఫైనలులో సెంట్రల్—రాజస్థాన్ టీము ఆంధ్రపై 3—0 గేములలో గెలుపొందింది. రెండవ సెమి ఫైనలులో బొంబాయి పంజాబ్—ఢిల్లీపై 3—1 గేములో గెలుపొందింది.

కబడీలో ఆంధ్ర జయాపజయాలు రెండింటిని చవి చూచింది. ఆంధ్ర, పంజాబ్, ఢిల్లీ 27—8 పాయింట్లతో వోడించింది. అంటే దరిమిలా బెంగాల్ ఆంధ్రపై 48—21 పాయింట్లతో విజయ మొందింది.

సైన్యంనుంచి మిల్కాసింగ్ రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 1: ఒలింపిక్ పరుగు పందెగాడు జమేదార్ మిల్కాసింగ్ సైన్యంలో ఉద్యోగానికి రాజీనామా యిచ్చి హైదరాబాద్ నుంచి యిక్కడకు వచ్చారు.

1953 లో సామాన్య సైనికునిగా ఈయన సైన్యంలో చేరారు.

ఎమెచూర్ హోదాలో ఎథ్లెటిక్ పోటీలలో ఇకముందు కూడా పాల్గొనడానికి ఆయన నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

శ్రీ హత్యానేరానికి

బ్రిటన్‌లో శిక్ష

లివర్ పూల్ (ఇంగ్లండు), ఫిబ్రవరి 28: శ్రీమతి సవితా టెన్ పటేల్ అనే 22 సంవత్సరాల భారతీయురాలిని హత్య చేసిన నేరానికి 25 సంవత్సరాల వయసుకల ఒక భారతీయునికి ఈమధ్య ఆజన్మ కారాగారశిక్ష విధించారు.

ముద్దాయి పేరు కతీ ఫీ ఆడ్డీ. వృత్తి ప్రతిభడకటం. ప్రిస్టన్ రోడు సమీపాన నివసిస్తున్నాడు. నిందితుడు తాను నిర్దోషినని వాదించాడు.

నిందితుడు రెడ్డి శ్రీమతి పటేల్‌ను ఆమెభర్తనూ (అలియాస్ భారతీయుడే) రెండు పర్యాయాలు విందుకు ఆహ్వానించాడట. కానివారు ఆ ఆహ్వానాన్ని తిరస్కరించటంతో శ్రీ రెడ్డియే వాళ్ళ గృహానికివెళ్ళి పంటకత్తితో శ్రీమతి పటేల్ బీవునూదా మెడ మీద 12 పర్యాయాలు పొడిచాడని ఆరోపించారు. అంతేకాక నిందితుడు ఆకత్తితోనే శ్రీ పటేల్ బుగ్గపై గాయం చేసి ఆతరువాత అదేకత్తితో తన కుత్తుకను ఖండించుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడనికూడా ఆరోపించారు.

శ్రీ రెడ్డి తాను శ్రీమతి పటేల్‌ను చంపలేదని అన్నాడు. శ్రీమతి పటేలే తనను చంపటానికి కత్తి తీసుకొని మీద పడిందనీ, ఆ సమయంలో లాడ్జిలోని ఒక వ్యక్తి తనను పట్టుకున్నాడనీ, ఆ సందర్భంలో తాను కత్తికొరకపోరాడి ఆకత్తిని స్వాధీనం చేసుకున్నాననీ, ఇంతలో తనకు తల తిరిగిపోయిందనీ హాస్పిటల్‌లో స్పృహవచ్చేవరకూ తన కేమీ జ్ఞాపకంలేదనీ నిందితుడు రెడ్డి వాదించాడు.

విచారణ 5 రోజులకాలం జరిగిన పిదప నిన్న నిందితుడు రెడ్డికి జీవిత ఖైదు విధించారు.

సైగాన్ మత్రివర్గం రాజీనామా

సైగాన్, ఫిబ్రవరి 28: దేశంలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టడానికి నీలుగా అధ్యక్షుడు ఎన్గోదిన్ దియమ్ ఆధ్వర్యంలోవున్న మంత్రివర్గం నేడు రాజీనామా సమర్పించినట్లు తెలియవచ్చింది. కొత్త మంత్రివర్గం మార్చిలో ఏర్పాటవుతుంది. ఆ తరువాత ఏప్రిల్ లో ఎన్నికలు జరుగుతాయి.

వ్యవసాయ అధికోత్పత్తి

రిషన్ రైతులకు కృష్చేవ్ సూచన

లండన్, మార్చి 1: వ్యవసాయ క్షేత్రాలలో తలకు 1 కి చేసే ఉత్పత్తిలోను, మొత్తం ఉత్పత్తిలోను, త్వరలో అమెరికాను మించగల విధంగా సోవియెట్ రైతులు కృషి చేయాలని శ్రీ నికితా కృష్చేవ్ నిన్న గురువారం నాడు ఒక రైతు మహాసభలో సూచించారు.

అణ్వస్త్రాల నిర్మాణంలో సోవియట్ ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, కృషిని శ్లాఘించారు. "ఈనాడు అమెరికన్ సామ్రాజ్యవాదులు మనచుట్టూ వుండిన స్థావరాలలో తమబలాన్ని పోగొట్టుకున్నారు. సోవియెట్ రాకెట్ వేలాది కిలోమీటర్ల నుంచి పైకిలేచి గమ్యస్థానానికి చేరగలగడమే కారణం" అని వివరించారు.

నెహ్రూతో భూటాన్ రాజు చర్చలు

సంతృప్తికరంగా సాగాయని

మహారాజు వెల్లడి

కలకత్తా, ఫిబ్రవరి 26: భారత ప్రధాని శ్రీ నెహ్రూతో తాము న్యూఢిల్లీలో జరిపిన సంప్రతింపులు చాల సంతృప్తికరంగా సాగాయని భూటాన్ మహారాజు నేడు వెల్లడించారు.

తాము శ్రీ నెహ్రూతో భూటాన్ పరిస్థితినిగురించి ప్రత్యేకంగా భూటాన్ చైనా సరిహద్దులు, ఉభయులకూ ఆసక్తికరమైన విషయాలను చర్చించామని మహారాజు వెల్లడించారు.

భూటాన్ మహారాజు తన ప్రధాని శ్రీ జిగ్మీడోర్జీ, భూటాన్‌లోని భారత ప్రభుత్వ రాజకీయ ప్రతినిధి శ్రీ ఎ. బి. పంత్ లతో కలిసి పూనానుండి కలకత్తా వచ్చారు. వీరితోపాటు మహారాజు స్వంత బృందం కూడ రాష్ట్రపతి స్వంత విమానం రాజహంసలో ఇక్కడికి వచ్చారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆంతరంగికశాఖ కార్యదర్శి, కలకత్తాలోని భూటాన్ వాణిజ్య ప్రతినిధి, గవర్నర్ కార్యదర్శి, మహారాజుకు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

మహారాజు కలకత్తాలో ఒక వారం రోజులు ఉండగలరని తెలుస్తున్నది.

కెన్యాఎన్నికల్లో ఎంబోయా గెలుపు

నైరోబి, ఫిబ్రవరి 27: శ్రీ టామ్ ఎంబోయా తూర్పు నైరోబి యియోజకవర్గంనుండి అత్యంత మెజారిటీతో ఎన్నికయ్యారు.

8 దినాలుగా జరిగిన సాధారణ ఎన్నికల ప్రథమ ఫలితాలు నేటిరాత్రి యిక్కడ ప్రకటించారు.

కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (ప్రధాన కార్యదర్శిగా వుంటున్న శ్రీ ఎంబోయాకు 31 వేలకు పైగా వోట్లు వచ్చాయి. ఆయన ప్రత్యర్థికి 2,600 వోట్లు మాత్రమే వచ్చాయి. కెన్యా వర్క్స్ శాఖామంత్రి శ్రీ బి. ఇ. వాదూ (వ్యక్తిత్ర) 154 వోట్లు తేడాతో యింకొక స్వతంత్ర సభ్యుని వోడించారు. క్వేల్ యియోజకవర్గంనుండి కెన్యా ఆఫ్రికన్ డెమోక్రటిక్ యూనియన్ అభ్యర్థి 418 వోట్లు తేడాతో స్వతంత్ర సభ్యునిపై గెలుపొందారు.

క్రొత్త శాసన మండలిలో ప్రథమంగా ఆఫ్రికన్లకు మెజారిటీ వుంటుంది. మండలి సభ్యుల సంఖ్య 53. తమ 33 స్థానాల్లో 32 స్థానాలకు ఆఫ్రికన్లు ఎన్నికవుతారని భావించారు.

పెరాకోరాజు సమాధి

రాబాట్, ఫిబ్రవరి 28: మొరాకో రాజు మృత దేహాన్ని నేటి రాత్రి మూడు శతాబ్దాల నుంచి పాలిస్తున్న వారి పూర్వీకుల సమాధుల ప్రక్కనే సమాధి చేశారు.

సమాధి చేయడానికి తీసుకొని వెడుతుండగా అనేక లక్షల మంది ప్రజలు తుదిసారి రాజు దర్శనం చేసుకున్నారు. కొంతమంది స్త్రీలు బిగ్గరగా ఏడుస్తూ, గోళ్ళతో తమ చెక్కిళ్ళను గీరుకున్న హృదయ విదారక దృశ్యాలు కనవచ్చాయి. దుఃఖభారంతో కొందరు అక్కడికక్కడే నేలమీద మూర్ఛిల్లిపోయారు. పర్వత ప్రాంతంలో నివసించే కొండజాతివారు కత్తితో కుత్తుకపై పొడుచుకున్నారు.

సమాధి చేస్తూండగా ఏడ్పు ధ్వనులు ఒక మైలువరకు వినిపించాయి.

1100 మైళు వెళ్ళిన

అమెరికా రాకెట్

కేప్‌కానవరాల్, మార్చి 2 ఇక్కడ పది మైళ్ళ దూరంలో గల కేంద్ర ఒక నౌక నుంచి సుదూరానికి వెళ్ళగల కొత్తరకం పోలరిస్ రాకెట్టును నిన్న విజయవంతంగా ప్రయోగించారు.

ఏ—2 తరంగతి కిందకు రాగల రాకెట్ లను ఇంతవరకు ఎదుసార్లు ప్రయోగించగా నాలుగు ప్రయత్నాలు నష్టమైనవి.

నిన్నటి రాకెట్ 1100 మైళ్ళ ప్రయాణించినట్లు వెల్లడయింది.

ఏ—2 తరంగతి రాకెట్లు 1725 మైళ్ళ వరకు, ఏ—1 తరంగతి రాకెట్‌లు 1380 మైళ్ళ వరకు ప్రయాణించగలవు. మైళ్ళవరకు తెలియనించగలవు.

రాజధానిలో ఉద్యోగ 'ఐక్యతాదినం'

వివిధ సంఘాల

అధ్యర్యాన బహిరంగసభ

('ఆంధ్రపత్రిక' నిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 28: ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం, కేంద్ర ఎన్. జి. ఓ.ల సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. ఓ.ల సంఘం, రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం, వాల్దవ తరగతి ఉద్యోగుల సంఘాల సంయుక్త యాజమాన్యాన నిన్న రాష్ట్రవ్యాప్తంగా 'ఐక్యతాదినం' పాటింపబడింది.

సచివాలయ మైదానాలలో నిన్న జరిగిన సభకు వెయ్యిమందికి పైగా ఉద్యోగులు హాజరయ్యారు. హైదరాబాద్ ఎన్.జి.ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ సుకేంద్రనాథ్ అధ్యక్షతన సభ జరిగింది.

సచివాలయ సంఘ కార్యదర్శి శ్రీ నారాయణరెడ్డి హైదరాబాద్ కేంద్ర ఉద్యోగుల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ శాస్త్రి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రామయ్య, వాల్దవ తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ మూర్తుజా ఉద్యోగుల ప్రధాన కోరికలపై ప్రసంగించారు.

గాష్ట్రంలోని అత్యధిక జూనియర్ కాలేజీలకు ప్రాధాన్యతనివ్వరించే ఏకైక సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. సంఘాన్ని ప్రభుత్వం తిరిగి గుర్తించినందుకు సంతృప్తిని వెల్లడిస్తూ ఈ మహాసభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

అన్ని శాఖలా కార్యక్రమాలలోనూ ఉద్యోగులు కష్టించి పనిచేసి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని ఇవ్వగలదని ఈ తీర్మానం హామీ ఇచ్చింది.

ఉద్యోగులు తాము ఏ ఏ రంగాలలో నియుక్తులైనా ఆ రంగాలలో తాము చేయగలిగినదంతా చేయాలని తాము జాతీయ ప్రభుత్వానికు సహాయపడుతున్నామని ఉద్యోగులు గర్వించాలనీ ఈ తీర్మానం అభ్యర్థించింది. అందుకుల ఉద్యోగ కార్యక్రమ విధానాలను మెరుగుపరచటం కొరకు ఉద్యోగులు కృషిచేయాలని ఈ తీర్మానం అభ్యర్థించింది.

రెండవ కేంద్రపరిధిన సంఘ నిధాన్నులు పొరుగురాష్ట్రాలలోని పరిధిన సంఘాల నిధాన్నులు వివిధ సదుపాయాలు కలుగచేయటం దృష్ట్యా ఈక్రింది అంశాలలో పరిస్థితి అభివృద్ధి చేయాలని కోరటానికి ఉద్యోగులకు న్యాయమైన కారణాలు ఉన్నాయని ఈ తీర్మానం వివరం చేసింది. (1) ఉద్యోగులందరికీ కనీస వేతనాలు (2) జీతభత్యాలలో న్యాయాసాలను తొలగించటం (3) కరువు భత్యాన్ని జీతంలో కలిపివేయటం (4) మరో పదిరూపాయలు అదనపు కరువు భత్యం ఇవ్వటం (5) సిటీ అలవెన్సు 20 రూపాయలు ఇవ్వటం (6) ఇంటి అద్దె అలవెన్సు నుంచారు చేయటం (7) భారత ప్రభుత్వ పింఛను పథకాన్ని ఉదారంగా సవరించటం (8) సెలవు నిబంధనలను ఉదారంగా సడలించటం (9) బిటన్‌లోని విట్లెబాన్సిల్స్ పద్ధతిన సంప్రతింపుల యంత్రాంగాన్ని ఏర్పాటు చేయటం (10) ఆఫీసు పని చేసే గంటలను సంవత్సరం పొడవునా ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గంటల వరకూ ఏర్పాటు చేయటం (11) సంవత్సరానికి తిరిగి 15 రోజులు కాజువల్ సెలవులు మంజూరు చేయటం.

సమితి సైనికుల చిత్రహింస

కాంగోలీల దురాగతం

లియోపాల్డ్‌విల్లే, మార్చి 1: బెల్జియం రాజ్య సమితికి చెందిన ఆగురుగురు టునీసియన్ సైనికులను, ఒక ఆఫీసర్‌ను కాంగోలీ సైనికులు అరెస్టుచేసి నిర్దాక్షిణ్యంగా కొట్టి ఆతర్వాత విడుదలచేసినట్లు సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు.

వారినద్ద నుంచి మూడు రైఫిల్సు, రెండు పిస్టల్స్ ఆరు గ్రనేడ్‌లు, మంగు సుండు స్వాధీనం చేసుకొన్నారట.

టునీసియా సైనికులు లియోపాల్డ్‌విల్లే శివారులో రేషన్‌లు సప్లయి చేస్తుండగా పై దురాగతం జరిగిందట.

మూడవ ప్రణాళికలో నూనె

విత్తనాల ఉత్పత్తి

అధికం చేసేందుకు కృషి

చేయాలని విజ్ఞప్తి

బొంబాయి, మార్చి 1: భారత వ్యవసాయ పరిశోధన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ వి. శంకర్ నేడు ఇక్కడ మాట్లాడుతూ, మూడవ ప్రణాళికలో నూనె విత్తనాల ఉత్పత్తి పెంపు చేయడానికి విరివిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మూడవ ప్రణాళికలో ఈ విత్తనాలు 92 నుంచి 95 లక్షల టన్నుల వరకు పెంచాలని నిశ్చయింపబడింది. అనగా ద్వితీయ ప్రణాళికలో కన్న 21 శాతం ఎక్కువని తెలియజేశారు.

శ్రీ శంకర్ భారత కేంద్ర, నూనె విత్తనాల సంఘం సర్వాలుగల వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, చేలు రకమైన విత్తనాలతో, అధిక్షిణకమైన వ్యవసాయ పద్ధతులతో ప్రణాళిక నిర్మాణాలను చేసుకొనగలడమే కాక, దేశంలో ఈ విత్తనాలు విరివిగా సరఫరా చేయవచ్చని చెప్పారు.

ఆకాశవాణి

[తెలుగులో - వార్తలు ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

ఆదివారం, మార్చి 5

హైదరాబాద్ (ఎ)

405.4 మీటర్లు

ఉ. 6—30 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—15 అమరవాణి: సంస్కృతి కార్యక్రమం, 7—30 పి. బి. దేశపాండే: భజన్, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా. 8—30 ఇండియన్ మార్నింగ్స్, 8—35 సుబద్ధ సంగీతం, 8—45 పిల్లలకు పాటలు, 9—00 బహ్యంతేలియే.

మ. 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి: ప్రదాళిక ప్రశ్నావళి, 1—45 విరామ సంగీతం, 2—00 ప్రదేశ్ సంగీత సంగీతం, 2—10 ఉ. వా. 2—20 బాల వినోదం, 3—00 వాతావరణ సూచన.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా. 6—15 నగరవాణి, 7—15 కన్నడ శ్రోతలకు, 7—30 మాయా: నాటిక (హిందీ), 8—00 చిత్ర సీమ, 8—30 ఎస్. బి. దేశపాండే, 9—15 ఉ. వా. 9—30 ఆంగ్ల ప్రసంగం, 9—45 గులామ్ మహమ్మద్‌ఖాన్: సారంగి, 10—00 ఎస్. బి. దేశపాండే: భజన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

49.02 మీటర్లు

ఉ. 6—30 ఎ వలె, 8—45 జయలక్ష్మి సంతానం.

30.86 మీటర్లు

మ. 12—30 ఎ వలె, 2—10 కె. వి. నారాయణస్వామి, 2—20 ఎ వలె, 3—00 వాతావరణ సూచన.

సా. 6—00 ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 లక్ష్మీజయ సంతాన 8—00 ఎ వలె, 9—15 ప్రా. జి. సి. చటర్జీగారి విశ్వవిద్యాలయ పరీక్షా విధానము అను (వినంగమునకు తెలుగు అనువాదము, 9—30 ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6—30 కందుకూర

బేషరతుగా భారత్‌కు పశ్చిమ జర్మనీ ఋణం

భవిష్యత్ బుణాలలో కొంతభాగం కేటాయించవచ్చునని జర్మన్ మంత్రిసూచన

న్యూఢిల్లీ, మార్చి 3: భారతదేశపు తృతీయప్రణాళికకై పశ్చిమ జర్మనీ ఇచ్చే భవిష్యత్ బుణాలలో కొంతి భాగం ఏ షరతులూ లేకుండా ఇవ్వటం జరుగుతుంది. ఈ ప్రవ్యాన్ని ప్రపంచం లోని ఏభాగంనుండి కొనుగోలు చేయ టానికయినా వినియోగించవచ్చును.

ఈ విషయాన్ని జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ఖజానామంత్రి డాక్టర్ హాన్స్ విల్ హెల్మ్ నేడు పత్రికా విలేఖరు లకు సూచించారు.

తృతీయ ప్రణాళిక ప్రథమసంవత్సరంలో భారత్‌కు పశ్చిమ జర్మనీ డి. ఎం. 410 మిలియన్లు (45.5 కోట్లు) ఇస్తున్నది. ఈ మొత్తంలో డి. ఎం. 280 మిలియన్లను, రూర్కెలా ఉక్కు కర్మాగారనిర్మాణ సందర్భంలో భారతదేశం కొన్ని పశ్చిమ జర్మనీ కంపెనీల నుండి తెచ్చిన ఋణాలు తీర్చటానికి వినియోగిస్తారని శ్రీ విల్ హెల్మ్ అన్నారు. అయితే యీ మొత్తాన్ని భారతదేశం పశ్చిమజర్మనీ ప్రభుత్వానికి 8 సంవత్సరాల తరువాత చెల్లించవచ్చు. మిగిలిన డి. ఎం. 170 మిలియన్ల లోనూ డి. ఎం. 100 మిలియన్లు త్వరలోనే భారత్‌కు ఇవ్వటం జరుగుతుంది. దీనికి 15 సంవత్సరాలలో తిరిగి చెల్లించవలసి ఉంటుంది. మొదటి పాయిదా 5 సంవత్సరాల తరువాత చెల్లించాలి.

పశ్చిమ జర్మనీ, పోలియట్ రష్యా, ప్రపంచబ్యాంకులు తామిస్తున్న ఋణాలకు వడ్డీరేటుకన్నా అధికవడ్డీ వసూలుచేస్తున్నదని ఒక విలేఖరి సూచించగా శ్రీ విల్హెల్మ్ జర్మనీ పెట్టుబడి మార్కెట్‌లో వడ్డీరేటు అధికమని అన్నారు. భారతదేశానికి ఇచ్చే భవిష్యత్ ఋణాలపై వడ్డీరేటు జర్మనీ పెట్టుబడి మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

పశ్చిమ జర్మనీతో భారత్ వ్యాపారం లాభకరంగా సాగటం లేదన్న విషయాన్ని జర్మన్‌మంత్రి ప్రస్తావించి తమ ప్రభుత్వం భారతదేశపు ఎగుమతులను పరిశీలించిందని అన్నారు. కాని తమ దేశం ఇతోధికంగా భారతీయ వస్తువులను కొనేవిధంగా కొనుగోలు స్వల్పరుచి అయిన అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ పశ్చిమ జర్మనీలో భారత్ తినవస్తువులను మరింతగా విక్రయించటానికి తమ ప్రభుత్వం సాయపడగలదని ఆయన అన్నారు.

కాఫీ, టీలమీద కొనుగోలుపన్నును రద్దుచేస్తే భారత్‌నుండి కాఫీ, టీ ఎగుమతులు వృద్ధిఔతాయి. కాని జర్మనీ ప్రభుత్వం ఆవిధంగా చేస్తుందా అని ప్రశ్నించగా తమప్రభుత్వం ఈపన్నుల వల్ల వచ్చే ఆదాయాన్ని వదులుకొనే స్థితిలోలేదని శ్రీ విల్ హెల్మ్ అన్నారు. ఆదాయంలో ఏమార్పు తీసుకొస్తేనా జర్మనీ భారత్‌కు సహాయం చేసే శక్తికి దెబ్బ తగులవచ్చునని ఆయన అన్నారు. ఒకవేళ యీ వస్తువులమీద కొనుగోలు సుంకం రద్దుచేసినా అందువల్ల భారత్‌కు ఆశించే సహాయం జరుగుతుందని తాము అనుకోవటం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.

భారతదేశంనుండి వస్త్రాల దిగుమతిని గురించి ప్రస్తావిస్తూ, విదేశీవస్త్రాల దిగుమతిపై పశ్చిమ జర్మనీలోని ప్రస్తుత నిర్బంధాలను 1961 నుండీ క్రమేణీ తొలగించటం జరుగుతుందని శ్రీ విల్ హెల్మ్ అన్నారు. 1965 నాటికి వస్త్రాల దిగుమతిపై జర్మనీ అన్నినిర్బంధాలనూ రద్దుచేస్తుందనీ, అప్పుడు భారత్ కూడా ఇతరదేశాలతో సరిసమానప్రాతిపదికపై వస్త్ర వ్యాపారంలో పోటీ చేయవచ్చునీ అన్నారు.

కేంద్ర గనులు ఇంధనశాఖ మంత్రి సర్దార్ స్వరన్‌సింగ్‌తో జరిపిన చర్చలను గురించి ప్రశ్నించగా శ్రీ విల్ హెల్మ్ "నూనెఉత్పత్తి రంగంతో సహా అనేక అంశాలు చూడబడ్డాయి. మేము ఆ ఫలహారాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాము. ఈ ప్రాజెక్టులలో మేము శ్రద్ధతీసుకుంటాము" అని అన్నారు.

చిన్న కారుల ఉత్పత్తి విషయంలో పశ్చిమ జర్మనీ భారత్‌కు సహాయం చేయగలదా అన్నప్రశ్నకు సమాధానంగా జర్మన్‌మంత్రి ఆవిషయం చాల ప్రారంభదశలో ఉన్నదనీ, అందువల్ల తాము స్పష్టమైన సమాధానం యిచ్చే స్థితిలోలేమనీ తెలియజేశారు.

శాంతిగ్రహం వైపు వెళ్తున్న సోవియట్ రాకెట్

భూమితో సంబంధాలు తెగిపోయినట్లు టాస్ ప్రకటన

మాస్కో, మార్చి 3: సోవియట్ రష్యా శాంతిగ్రహంవైపు ప్రయోగించిన రాకెట్‌తో సోవియట్ పరిశోధనా కేంద్రాల సంబంధాలు తెగిపోయాయని నేడు అధికారికత్వేన ప్రకటింపబడింది.

ఈ సంబంధాలు పోనుచారానాడు తెగిపోయాయనీ, అయితే సోవియట్ యూనియన్‌లోని ఒక పెద్ద పరిశోధనా కేంద్రంనుండే రాకెట్‌తో తిరిగి రేడియో సంబంధాలను ఏర్పాటు చేసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ రాకెట్ ప్రస్తుతం భూమికి 40 లక్షల మైళ్ళకు పైబడినదూరాన వుంది.

టాస్ ప్రకటనపై వ్యాఖ్యానించటానికి మాస్కోలోని శాస్త్రజ్ఞులు నిముఖత ప్రకటించారు. రాకెట్‌తో రేడియో సంబంధాలను పునరుద్ధరిస్తేనే కాని లేకుంటే రాకెట్ విలువ విపరీతంగా తగ్గిపోగలదనే భావం వారిలో గోచరించింది.

ఈ రాకెట్ మేనెలలో శుక్రగ్రహాన్ని సమీపించినప్పుడు అక్కడి ఉపగ్రహాన్ను, ఆకర్షణశక్తులనూ లెక్కకట్టాలని సోవియట్ శాస్త్రజ్ఞులు ఆశించి ఉన్నారు.

బ్లూస్కాట్ రాకెట్

అమెరికాచే జయప్రదంగా ప్రయోగం

కానవరాల్ అగ్రం, మార్చి 3: అమెరికా నేడు ఒక బ్లూస్కాట్ రాకెట్‌ను అంతరిక్షంలోకి దాదాపు 1600 మైళ్ల దూరం జయప్రదంగా ప్రయోగించింది. రేడియో దూరదర్శినిలాంటి యంత్రాలను ఈరాకెట్‌లో అమర్చారు.

నూనెపుని అంతరిక్షయానానికి అవరోధం కల్పించే రేడియేషన్ చిక్కులను పరిశీలించేనిమిత్తం 75 అడుగులలో రాకెట్‌ను ప్రయోగించారు. దీనికి నాలుగుఇంజన్‌లు ఉన్నాయి.

172 పౌన్ల బరువుగల ఉన్న వివిధ యంత్రాలను ఇందులో అమర్చారు. వ్యవసాయచర్మంమాదిరి రేడియో ధార్మిక శక్తిని పీల్చుకోగల ఒక ద్రవ్యాన్ని కూడా ట్యూబ్‌పైప్-ఇందులో ఉంది.

అంతరిక్షంలోకి వెళ్ళి తిరిగి భూమి మీదకి రావటానికి పట్టే 40 నిమిషాల లోను సమాచారాన్ని రేడియోప్రసారం చేయటానికి ఈ యంత్రాలు ఉపకరిస్తాయి.

రాజ్‌భవన్ వార్తలు

హైదరాబాద్, మార్చి 3: శ్రీమతి సరోజినీదేవి ఆస్థానిమజ్జన పార్టీ కోత్సవంలో పాల్గొనటానికి నిన్న గవర్నర్ శ్రీ భీమ్‌సేన్‌సచార్, శ్రీమతి లలితా సచార్‌లు సంగమ్‌కు వెళ్లారు.

శ్రీమతి వి. కె. డాగా మరి ముగురు శ్రీమతి లలితాసచార్‌ను సందర్శించారు.

గవర్నర్, శ్రీమతి లలితాసచార్‌లు డాక్టర్ ఎస్. ఎం. జయసూర్యగృహానికి వెళ్ళారు.

వి. పి. ఎస్. ప్రొబేషనర్ శ్రీ ఎస్. ఎం. ఎస్. సిద్దా సాయంత్రంగవర్నర్‌ను సందర్శించారు.

భారత రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశానికి గవర్నర్ అధ్యక్షతవహించారు. ఈ సమావేశం రాజ్‌భవన్‌లో జరిగింది.

వేదలపై భారం అధికమౌతున్నది

కేంద్రబడ్జెట్‌పై రాజాజీ వ్యాఖ్య

బొంబాయి, మార్చి 3: కేంద్రబడ్జెట్‌లోని కొత్తపన్నుల ప్రతిపాదనలు పేద ప్రజలపై భారాన్ని అధికం చేయటం కోసమేనీయునని స్వతంత్రపార్టీ వ్యవస్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి నేడిక్కడ ప్రెస్ గిల్డ్ ఆఫ్ ఇండియా సమావేశంలో అన్నారు.

రాజ్యాంగహక్కులను కాంగ్రెస్ పార్టీ దుర్వినియోగం చేస్తున్నదనీ, రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ప్రజలను మోసంచేసే పాగానంగా మారుస్తున్నదనీ శ్రీ రాజాగోపాలాచారి ఆరోపించారు.

అధికారంలోఉన్న పార్టీ ప్రాథమిక హక్కులను గాలికి వదలివేసి రాజ్యాంగ మూలసూత్రాలనికి వ్యతిరేకంగా కృషిచేస్తున్నదని శ్రీ రాజాగోపాలాచారి అన్నారు.

కాంగ్రెస్ పార్టీ. రాజ్యాంగాన్ని మార్చటానికి పూనుకోకుండా ఉండవలసిందని శ్రీ రాజాజీ అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హామీలనూ, ప్రాథమిక హక్కులను పునరుద్ధరించటం స్వతంత్రపార్టీ లక్ష్యమని ఆయన అన్నారు.

అంతర్జాతీయ సంస్థలకు భారత్ విరాళాలు

వర్తమాన వర్షంలో 4.29 కోటు

బొంబాయి, మార్చి 3: వర్తమాన సంవత్సరంలో అంతర్జాతీయ సంస్థలకు భారత్ చెల్లించే విరాళాలు 4.29 కోట్లు అని అధికార పూర్వక లెక్కల ద్వారా తెలియవచ్చింది. ఈ మొత్తం గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన దానకన్నా 58 లక్షలు అధికము.

వర్తమాన సంవత్సరంలో భారత్ ఐక్యరాజ్యసమితి అత్యావసర దళాలకుగాను 91.62 లక్షలు చెల్లించినట్లు అంచనా వేయబడింది.

1961-62 బడ్జెట్‌లో భారతదేశం 57 అంతర్జాతీయ సంస్థలకు కలిపి 3.96 కోట్లు చెల్లించేందుకు ఏర్పాటు చేయబడింది.

బంజర్లపంపిణీ కార్యక్రమం కొద్దినెలల్లోపూర్తిఅయేదికాదు

శాసనసభలో ఆర్థికమంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' విశేష)

హైదరాబాద్, మార్చి 3: బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి శాసనసభలో నిన్న సమాధానం చెబుతూ ఒంజరు భూముల పంపిణీ కార్యక్రమం కొద్దినెలల్లోపూర్తి కాగలదనిభావించడం పొరపాటని తేలియజేశారు. నిజానికి జాతులకు బడ్జెట్‌లో మెత్తాలను ఏమీ తగ్గించలేదనీ కూడా ప్రతిపక్ష సభ్యుని ప్రశ్నకు బదులు చెప్పారు.

'తెలంగాణా నాయకులు భ్రాంతి లేకుండా విమర్శచేశారని నేను అనలేదు. కాని వారు చెల్లడించిన దృక్పథము మాత్రము సరిగాలేదని చెప్తున్నాను.

బంజరు భూములు, ఇంతవరకు ప్రభుత్వము అయిదున్నర లక్షల యకరాల వరకు పంచిపెట్టింది. ఈ కార్యక్రమము కొద్దినెలల్లో పూర్తి అవుతుందని అనుకోవడము పొరపాటు. త్వరగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలనే అదనపు నిబ్బందిని మంజూరు చేశాము. అంతేగాదు డిప్యూటీ తహశీల్దారుకూడా ఈ వ్యవహారాలు చూడవచ్చిని మేము ఏర్పాటు చేయడంలో అర్థము ఈ పని శీఘ్రంగా జరిపించాలనే.

చిన్న నీటివనరుల క్రింద మూడో ప్రణాళికలో 18 కోట్ల 26 లక్షలు కేటాయించాము. కేంద్రము అదనముగా ఇస్తానన్న గుర్రి కోట్లతో ఇది 23 కోట్లపైచిల్లర అవుతుంది!

(ఆంధ్రప్రదేశ్ ఏర్పడేనాటికి కొన్ని వందల గ్రామాలే విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగివున్నాయి. ఇప్పుడు వేల సంఖ్యలోకి వచ్చాయి. మద్రాసులో చిరకాలముగా అమలుచేసిన పథకాలు బటి ఆ రాష్ట్రము నూటికి 40 వంతులు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగి వున్నది. గనుక ఆ విషయంలో రైతులకు వారు అధిక సౌకర్యాలు కలుగచేశారని పోలిక లేవడం పుచితమగాదు. ఏడెనిమిదికోట్ల రూపాయల పథకాలు అమలు చేసుకోగల సాధనసంపత్తి మనము సేకరించుకోవాలి. ఈ విషయంలో ప్రతిపక్షనాయకులు, పబ్లిక్ వర్కుస్ మంత్రి, నేను కూర్చొని ఏవిధముగా వ్యవహారాలు సత్వరము నడుపుకోవడమో తెల్సుకోవచ్చు'.

'నిన్నజాతులకు ఈ ఏడాది బడ్జెట్‌లో ఏమీ తగ్గించలేదు. క్రిందటేడు రెండువందల ఎనభై లక్షలు బడ్జెటులో కేటాయించగా మన సవరణలో ఇతర రకాల ఖర్చు పెట్టవలసి వోట్లనుంచి కేంద్రము మనకు ఒక కోటి ఇచ్చింది. దానితో అది తిరుగు అంచనాలలో 280 లక్షలుగా చూపబడింది. ఈ ఏడు పెట్టుబడి ఖర్చు రివిజన్ పద్దులక్రింద రు. 3 కోట్ల 60 లక్షలు కేటాయించబడింది.

శ్రీ సుందరయ్య: బడ్జెట్ కొండజాతులకు క్రిందటేడు 83 లక్షలు వుంటే ఈ ఏడు 68 లక్షల 72 వేలు. అదీ నిమ్న జాతులకు క్రిందటేడు ఒక లీలగు అరవై ఎనిమిది లక్షలుంటే ఈ ఏడు ఒక కోటి పదహారు లక్షలు అని అంకెలు చెప్తున్నాయి. మరి దీని కేమంటారు.

ఆర్థికమంత్రి: తగించలేదని మళ్లీ చెప్తున్నాను.

శ్రీ సుందరయ్య: అయితే మరి బడ్జెట్ పుస్తకాలు తగుల బెట్టమనా మీ భావం.

ఆర్థికమంత్రి: అబ్బే - తగుల బెట్టకూడదు. జాగ్రత్తగా వుంచాలండి. రిసన్యూ అంచనాలలో 2 కోట్ల 70 లక్షలు పెట్టుబడి ఖర్చుక్రింద 28 లక్షలు వేశారు. ఈ ఏడు కేంద్ర ప్రభుత్వ పథకాల క్రింద 20 లక్షల 79 వేలు వస్తాయని అనుకుంటున్నాము. వచ్చే ఏడు మరి 30 లేక 40 లక్షలు రావచ్చు. ఈ అంకెల తకరారు గురించి శ్రీ రాజేశ్వరరావుగూడా అభ్యంతరము తెలుపుగా ఆర్థికశాఖ కార్యదర్శి, సాంఘిక సంక్షేమ అధికారి తాము ఒకరిద్దరు ఇతర నాయకులు కలిసి సంగతి తేల్చుకుందామని తొందరపడవద్దని ఆర్థిక మంత్రి అన్నారు.

'ఇక వృద్ధాప్యములో వున్న నిరాధారులకు 8 లక్షలు రూపాయలు కేటాయించడముపై ఏమేమో అన్నారు. కొడుకులు, కూతుళ్లువున్నవారికి ఈ సహాయం లభించదు.

శ్రీ సుందరయ్య: దీనికోసము కొడుకులు తిండ్రులను నిరాధారులను చేసే.

ఆర్థికమంత్రి: నిబంధనచెప్తే దానిని తప్పించుకోవడానికి ఎప్పుడూ ఏదో మార్గము వెతుకుతూనే వుంటాగు. అవసరమైతే మరో 2 లక్షలు గూడా వెచ్చిస్తాము.

హైదరాబాద్ విజయవాడలలో భిక్షుకులకు గృహాలు ఏర్పరచి వారికి వృత్తి కల్పించడానికి ఏర్పాటు చేస్తున్నాము. తప్పుదారులుపట్టిన స్త్రీలను ఉద్ధరించడానికి కొన్ని సదుపాయాలు కలుగచేస్తున్నాము. ఇక బాలమందిరాలను గూడా ఏర్పాటుచేస్తున్నాము.

కొత్తమార్గములో మధ్యనిషేధమును అమలు చేయడానికి రు. 32 లక్షలు ఎందుకు వెచ్చించమని ఒకపత్రిక సంపాదకీయము వ్రాసింది. మామూలు కన్న అదులేక ఏడులక్షలే అదనముగా కొత్త ఏర్పాటువలన ఖర్చు అవుతుంది. 32 లక్షలు కొత్తఖర్చు కాదు.

'మనరాష్ట్రములో మనము అమలు చేస్తున్న అధికార వికేంద్రీకరణ ఆదర్శము యావత్భారతానికి దృక్కులను ఆంధ్రానికి పైకి మళ్లించినది. ఇందులో ఏమైనా లోపాలువుంటే సర్దుకుందామా గాని అధికార్లు జీపుల్లో తిరుగుతున్నారని ఇటువంటి విమర్శలు కూడుండలేదు. జీపుల్లో తిరగకుండా, కాఫీ త్రాగకుండా ఎల్లా? ప్రజల తరిపున మేము సామంతులుగాని పూర్వపు రాజులలేగాదు" అని మనవి చేస్తున్నాము. ఈ పథకము ఎల్లా అమలు జరుగుతుందో ఒక కమిటీ వేయమని అన్నారు. ఈ సభవారే ఒక పెద్దసంఘం లేదా శ్రీ బల్వంతిరాయ్ మెహతా అధ్యక్షతనే మనము ఒక పరిశీలనసంఘాన్ని వేసుకోవచ్చు. ఏమైనా లోపాలు వుంటే సర్దుకోవాలిగాని అసలు సంస్కరణనే ఎత్తిపారవేయమనడము సమంజసముగాదు.'

ప్రభుత్వంలోకన్నా వ్యాపారరంగంలో ఎక్కువ జీతాలు

మంచిదికాదని రష్యా ఉపప్రధాని సూచన: తేడాలు తొలగించగలమని సందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 3: భారతదేశంలో వ్యాపారరంగంలో ఉన్న పరిశ్రమలు ప్రభుత్వరంగంలో ఉన్న పరిశ్రమలకన్నా కార్మికులకు అధిక వేతనాలు ఇవ్వగలుగుతున్నాయనీ, ఇది మంచివిషయం కాదనీ సోవియట్ ఉపప్రధాని శ్రీ ఎ. ఎన్. కోసిగిన్ అభిప్రాయపడ్డారని తెలుస్తున్నది.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న శ్రీ కోసిగిన్ నిన్న రాజధానికి తిరిగి వచ్చారు. ఆయన నేడు ప్రణాళికా సంఘ సభ్యులతో ఒక గంటకాలం చర్చలు జరిపారు.

చర్చల సందర్భంలో శ్రీ కోసిగిన్, తాము గత కొద్దివారాలలో భారతదేశంలోని వివిధ పారిశ్రామిక సంస్థలను సందర్శించిన సందర్భంలో కలిగిన అనుభూతులను వివరిస్తూ పైవిషయం పేర్కొన్నారు. అంతేకాక శ్రీ గుల్జారీలాల్ నందా ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమలలోనూ వ్యాపారరంగంలోని పరిశ్రమలలోను పనిచేస్తున్న కార్మికులకిచ్చే వేతనాల విషయంలో ఒక విశదమైన సామ్యం ఏర్పాటు చేసేవిషయమై ఆలోచిస్తున్నదని శ్రీ కోసిగిన్‌కు తెలియచేశారు.

శ్రీ కోసిగిన్ ఈ చర్చల సందర్భంగా తమదేశంలో ఉత్పత్తి ఏవిధంగా అధికం చేయబడిందో వివరించారు. అధికోత్పత్తికి సోవియట్ యూనియన్ ఇస్తున్న వివిధ ప్రోత్సాహాలను ప్రస్తావించి ఈ పద్ధతినే భారతదేశంలోకూడా ప్రయత్నించవచ్చునని శ్రీ కోసిగిన్ చెప్పారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని, పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీని, సందర్శించిన శ్రీ కోసిగిన్ తమ అభిప్రాయాలను ఈ రెండు సంస్థలనూ ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని వెల్లడించారు.

అంకలేశ్వర్‌లోని నూనె విషయం ప్రస్తావించి శ్రీ కోసిగిన్ ఈ నూనె చాల మేలైనదని అన్నారు. ఇంతటి అత్యుత్తమ తరగతి నూనె సోవియట్ యూనియన్‌లోని బుల్లో మాత్రమే ప్రస్తుతం కనుగొనబడిందని శ్రీ కోసిగిన్ అన్నారు.

నూనె గనుల త్రవ్వకం విషయంలో భారత దేశపు కృషిని శ్రీ కోసిగిన్ ప్రశంసించారు. భారతదేశపు నూనె ఉత్పత్తి రంగానికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు.

పితాపురం పుర పాలకసంఘం

చెయిర్మన్ ఎన్నిక నిలుపుదల

పిఠాపురం, మార్చి 1: పిఠాపురం పురపాలక సంఘం ఎన్నికలు జనవరి 17న జరిగాయి. కాంగ్రెసు బలపరచిన వారు 14 మంది, గోపాలకృష్ణ పార్టీ వారు ఆరుగురు ఎన్నికైనారు. వైస్‌చైర్మన్ ఎన్నిక జనవరి 31-వ తేదీన ఆర్. డి. ఓ. జరుపుతూఉండగా, దీనిని జరపడానికి వీలులేదని దూళ్ళ అయ్యన్న హైకోర్టులో దాఖలుచేసినో రిట్ వల్ల చెయిర్మన్ ఎన్నిక ఆగిపోయింది.

పిఠాపురం మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు, కమీషనరు చెయిర్మన్ ఎన్నిక జరపడానికి హైకోర్టు ఆదేశించినందున ఈనెల 28-వ తేదీకి ఎన్నిక నోటీసు అమలుజరిగారు అయితే ఫిబ్రవరి 27-వ తేదీన ఓడిన్న దాఖలుచేసిన రిట్ మీద హైకోర్టువారు స్టే ఆర్డరు ఇచ్చిన కారణంచేత ఈసారికూడా చెయిర్మన్ ఎన్నిక జరగలేదు.

ప్రధాని నిధికి ప్రదర్శనలు

ఢిల్లీ పురపాలకుల ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 2: గత డిసెంబరు 31, జనవరి 1 వ తేదీలలో ఢిల్లీ నేషనల్ స్టేడియంలో జాతీయ సాంస్కృతిక సంస్థ ఏర్పరిచిన సాంస్కృతిక కార్యక్రమాలపై ఢిల్లీఎరిపాలకులు ఆరోపణలు చేయబోతున్నారని, సరియైన కారణాలేవైనా వుంటే చర్యలు కూడా తీసుకోనబడతాయని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో తెలిపారు.

అంతకుముందు శ్రీమతి లక్ష్మీమేనన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ ప్రదర్శన ప్రధాన మంత్రి సహాయ నిధికి, టి. బి. అసోసియేషన్ సహాయార్థం నిర్వహించబడిందనీ, దీనికొరకు ప్రభుత్వ అనుమతి అవసరంలేదని తెలిపారు. పై రెండు సంస్థలకు ఇంతవరకు ఆ ప్రదర్శనల తాలూకు సహాయం చేరియుండలేదని, ఆ కారణంగా దాని నిర్వాహకులపై చర్య తీసుకోవడం పబ్లైనదని కాదని కూడా శ్రీమతి మీనన్ తెలిపారు. ప్రదర్శనలు చాలా అసంపూర్తిగా నున్నాయని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఓరన్‌లో బాంబు ప్రేలుళ్లు

ఆరన్, మార్చి 2: నేడు ముస్లిం దుకాణాల ఎదుట వదు బాంబులు ప్రేలాయి. మంగళవారం సంఘటనల దర్యాప్తు ఫలితంగా 25 మంది అరెస్టయ్యారు.

సజీవంగా కాల్చివేయబడ్డ యూరపీయన్ స్త్రీలకు నేడు అంత్యక్రియలు జరుగుతుండగా యూరపియన్ల గుంపు ఒకటి నివాదాలిస్తూ ముస్లిములను తరిమివేసింది. ఒక ముస్లిం సైక్లిస్టును బాదేశారు. ఒక లారీ, ఒక మోటారు సైకిలు తగలబెట్టారు.

న్యూయార్క్, మార్చి 2 :నిరాయుధీకరణ సమస్యపై ఈ వేసవికాలంలో తమ ప్రభుత్వం సమగ్రమైన పరిశీలనను కొనసాగిస్తుందని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈలోగా జెనీవాలో అణ్వస్త్ర పాటవ పరీక్షల నిబ్బందలను గురించి రష్యా, అమెరికా, బ్రిటన్‌ల సమావేశం తిరిగి ప్రారంభం కాగలదని ఈ మూడు రాజ్యాలు అప్పుడు ఒక ఒప్పందానికి రాగలవని తాము ఆశిస్తున్నామని గూడా శ్రీ కెనెడీ ఈ సందర్భంలో వివరించారు.

పాకిస్తానుకు అమెరికా సహాయంలో నాలుగోవంతు కోత

'అమెరికా సరుకులే కొనాలన్న' విధానం అమలు: ఇతరదేశాల సప్లయిలు బంద్

కరాచీ, మార్చి 3: పాకిస్తానుకు చరుకులు సహాయం చేయటానికి 'అమెరికా సరుకులే కొనాలన్న విధానాన్ని మార్చి 1 నుంచి అమెరికా అమలు జరిపేవట్లు నేడొక ప్రకటన జరిగింది.

ఈ పథకాన్ని బట్టి జపాన్, జర్మనీ, హాంకాంగ్, కెనడా, తదితరదేశాల నుంచి పాకిస్తాన్ యికమీదట చేసుకునే దిగుమతులు వెల్లుబాటుకావని దిగుమతులు ఎగుమతుల ఛీఫ్ కంట్రోలర్ ప్రకటించారు. అమెరికా సరుకులే కొనాలన్న యీ విధానాన్ని అమలు జరుపకుండా నిరోధించటానికి పాకిస్తాన్ ప్రభుత్వం యిప్పటివరకు పోరాడుతూ వచ్చింది. ఈ పథకాన్ని గనుక అమలు జరిపేపక్షంలో మిగతా యూరోపియన్ నిపుణులకంటె అమెరికా నిపుణులలో హెచ్చుధరలు పలుకుతున్నందువల్ల పాకిస్తానుకు ఖర్చుతంగా చేతికి అందేసహాయం 25 నుంచి 30 శాతంవరకు తగ్గుతుంది. ఈ విధానాన్ని పాకిస్తానుకు అమలుజరుపకుండా చేయటానికి పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ యమ్. షోయాబ్ యిటీవల రెండుసార్లు వాషింగ్టన్‌కు వెళ్లినప్పుడు అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉన్నారు. కాని ఆయన కృషి ఫలించలేదు

ఈ నూతన విధానం మూలంగా యంత్రాలు, ముడిసరుకులు, ఇంధనాల అమ్మకంలో అమెరికాతో పోటీచేస్తున్న దేశాలు యిప్పుడు రంగంనుంచి నిష్క్రమించాయి. ఇప్పటికే పాకిస్తాన్ ఒక్క అమెరికానుంచి మాత్రమే తినకుకావలసిన సరుకులు కొనుగోలు చేసుకొనవలసి ఉంటుంది.

పాకిస్తాన్‌లో పురుషులకంటె స్త్రీలు దాదాపు 50 లక్షల మంది తక్కువగా ఉన్నట్లు యీ జనాభా లెక్కలనుబట్టి వెల్లడి అయింది.

తూర్పు పాకిస్తాన్ జనాభా 4 కోట్ల 8 లక్షలు.

దేశంమొత్తంమీదఅక్షరాస్యత 15.3 శాతం మాత్రమే ఉన్నట్లు యీ తాత్కాలిక అంకెలను బట్టి తేలింది. అక్షరాస్యత తూర్పు పాకిస్తాన్‌లోనే ఎక్కువ.

1981 లో పాకిస్తాన్‌లో జరిగిన యీ జనాభా లెక్కల సేకరణకు రు 90 లక్షలు యింతి తక్కువ వ్యయం కాలేదని పాకిస్తాన్ దేశీయాంగమంత్రి శ్రీ జకీర్ హుస్సేన్ తెలిపారు.

రాజధానిలో వేశ్యల గృహాలపై దాడి

14 మంది స్త్రీలు; 3 పురుషుల అరెస్ట్

హైదరాబాదు, మార్చి 3: వార్మి వార్ డివిజను పోలీసు అసిస్టెంటు కమీషనరు శ్రీ ఆర్. పద్మారెడ్డి ఆధ్వర్యాన ఒక ప్రత్యేక పోలీసుదళం నిన్న మీర్ చౌక్ హుస్సానీఆలం మొదలగు ప్రాంతాలలోని వేశ్యగృహాలపై దాడి జరిపి వ్యభిచార నిరోధకచట్టంక్రింద 14 మంది స్త్రీలనూ ముగ్గురు పురుషులనూ అరెస్టు చేశారు.

ఇండియానా బొగ్గుగనిలో ప్రమాదం

22 మంది మరణం

టెర్రెహోయాట్ ఇండియానా, మార్చి 3: గత రాత్రి ఇక్కడి బొగ్గుగనిలో చాలలోతున పంథరించిన ప్రేలుడులో 22 గని పనివారు మరణించారు. ఇంధనవాయు ప్రమాదంనుండి రక్షణ ఇచ్చే ముసుగులు ధరించినవారు ప్రమాదం జరిగిన సొరంగంలోనికి వెళ్ళి మృతుల భౌతిక దేహాలను వెలికి తీసుకునివచ్చారు. భూమిలోపల ఇంధనవాయువు ఎక్కువగా చేరివుండు మరికొన్ని ప్రేలుళ్ళు సంభవించగలవేమోనని గనులఅధికారులు భయపడుతున్నారు. ప్రేలుడు జరిగిన సొరంగాన్ని వెంటనే మూసివేశారు.

ప్రమాదకారణం సరిగా తెలియదు గానీ ప్రమాదానికి లోనైనవారు ఇంధనవాయువులో నిండిన ఒక ప్రాతిబడిన సొరంగంలోనికి వెళ్ళిఉంటారని భావిస్తున్నారు.

భూమి ఉపరితలానికి చాలలోతున ప్రేలుడు సంభవించింది. ఈధ్వని ఉపరితలాన్ని చేరలేదు. గనిలోనికి వెళ్లిన కార్మికులు మామూలుగా తెలిపోను వారకు సమాధానంఇవ్వలేకపోవడంతో ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు గుర్తించారు.

చనిపోయినవారి శరీరాలు గుర్తుపట్టలేనంతగా మండిపోయాయి. వారిలో పనిచేస్తున్న నెంబర్ల సహాయంతో వారిని గుర్తించవలసి వచ్చింది.

భీమానంస్థ అప్పులతో రాష్ట్రంలో పేదవారికి గృహవసతి

ముఖ్యమంత్రి సంజీవయ్య వివరణ: 'అజిత్‌పురం' కాలనీకి ప్రారంభోత్సవం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, మార్చి 3: రాష్ట్రంలోని పేదప్రజలకు గృహనిర్మాణము నిమిత్తము జీవిత భీమానంస్థనుండి కేంద్ర ప్రభుత్వముద్వారా 2 కోట్ల రూపాయల ఋణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కోరిందని, ఈ అప్పులకు భారతప్రభుత్వము హామీఇవ్వ నిశ్చయించిందని, ఈ ఋణం శీఘ్రముగా లభించగలదని తాము విశ్వసిస్తున్నట్లు నేటిఉదయం ఇక్కడ ముత్యాలంపాడులోని 'అజిత్ పురము'నకు ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వెల్లడించారు.

పట్టణములోని కాలువ గట్లను ఆక్రమించిన వారిని తొలగించి ఈ కాలనీలో మనతి ఏర్పాటు చేస్తున్నారు. పట్టణ ప్రజల కోరిక ప్రకారము ఈ కాలనీకి 'అజిత్ పురం' అని ముఖ్యమంత్రి నామకరణం చేశారు. విజయవాడ పట్టణం అభివృద్ధికి శ్రీ అజిత్ సింగ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ఇంకా ఇలా చెప్పారు : "మురికివాడల నిర్మూలనా కార్యక్రమం విజయవాడలో మరుకుగా సాగుతున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను. పాఠశాల ప్రసూతి గృహము మొదలైన సౌకర్యాలు గూడా క్రమేణా ఇక్కడ ఏర్పడగలవు. ఒక్కొక్క ఇంటికి రు. 1100 చొప్పున నాలుగువేల కుటుంబాలకు ఏర్పాటు చేస్తారు. రు. 48 లక్షలు ఖర్చు అవుతుం

ఓడియన్ - మద్రాస్
(పూర్తిగా యేర్‌కండిషన్ థియేటరు)
మార్చి 10 వ తేదీ నుండి అందరికి ప్రదర్శించే గొప్ప చలనచిత్రము.
రోజూ సా॥ 5 గం॥ రాత్రి 9-15
మరియు ఆదివారములు, శెలవుదినములలో సాయంత్రం రెండ్లకే ఉ॥ 10 గంటల ప్రదర్శనములు గలవు.
ఎం. జి. ఎం. విలియం వైలర్ చే గొప్పగా తీయబడ్డ చిత్రము.
"బెన్-హూర్"
టెక్నికలర్, 65 కామంలతో తీయబడినది. ప్రవేశపు టీకెట్లు:
రు. 3-15; 2-62; 1-81; 1-07
మొదటి 8 తరగతులకు అడ్వాన్సు బుకింగ్ చేయబడుతున్నది.

రాష్ట్ర వార్తలు

దేవరకొండ

దేవరకొండ పంచాయతి సమితి అధ్వర్యాన మేలా ఉత్సవాలు జరిగాయి. విద్యార్థుల, ఉపాధ్యాయుల యువజన సంఘాల ఆటల పోటీలు జరిగాయి. శ్రీ రామయ్య పారు.

జిల్లా కలక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ మేలాకు ప్రారంభోత్సవం జరిపారు. పంచాయతి అధ్యక్షులు శ్రీ యం. రంగారెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు గోపాల రెడ్డి, పుల్లారెడ్డి పర్వతరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ రామశర్మ వందన సమర్పణ తరువాత విందు సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

కాకరపర్రు

కాకరపర్రు యస్. వి. యస్. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఈ ఉత్సవానికి శ్రీ చిట్టా సుబ్బారావుచౌదరి భధ్యం. ఎల్. సి. (అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బులుసు సత్యనారాయణ మూర్తి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు వేదుల సూర్యనారాయణ శాస్త్రులపల్లి సుబ్బారావు, చర్ల భీమశంకరశాస్త్రి ప్రసంగించారు. రిజర్వు బ్యాంకు డైరక్టరు శ్రీ వేదుల నరసింహమూర్తి స్వర్ణ పతకాన్ని వి. టి. వి. కృష్ణమూర్తాచార్యులు గెలుచుకున్నాడు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ వి. నరసింహరాజు బహుమతులు పంచారు. వైజ్ఞానిక ప్రదర్శనాలు జరిగాయి.

దుద్దుకూరు

పెండ్యాల రామచంద్ర వెంకట కృష్ణ రంగారావు పేర నిర్మింపబడినున్న హైస్కూలు నిర్మాణానికి శ్రీ ముళ్ళపూడి తిమరాజు శంఖుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ నిధులు మిచ్చారు.

ఈ శంఖుస్థాపన సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ నిమ్మగడ్డ సీతారామయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు తిమ్మరాజు రామశాస్త్రి, గోపాలం ప్రసంగించారు. శ్రీ వేంకట్రావు వద్య రత్నాలు పదివారు. శ్రీ కాళీపట్నపు శేషశాయి వందన సమర్పణతో సభ ముగిసింది.

కాకినాడ

కొన్ని సంవత్సరాలనుంచి పని చేయక మూలపడివున్న పిఠాపురాదీశ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థి సంఘాన్ని ఇటీవల పునరుద్ధరించటానికి విద్యార్థులు సంకల్పించారు. ధనసేకరణా దివ్య వారాలికోసం ఈ క్రింది వారి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. శ్రీయుతులు బచ్చు సన్యాసిరావు (అధ్యక్షులు(, పాన్నాడ సుబ్బారావు (ఉపాధ్యక్షుడు(, పారుపూడి సుబ్బరాయుడు (కార్యదర్శి ఉగాదినాథు పూర్వ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేస్తారు.

శాస్త్రీయ గాన కళా మండలి నూతన కార్యవర్గానికి శ్రీయుతులు నారువాడ శ్రీరామూర్తి భగవతార్ (అధ్యక్షులు(, వై. వి. నారాయణశర్మ (ఉపాధ్యక్షులు(అల్లంరాజు సోమేశ్వరరావు (కార్యదర్శి(కంభంపాటి లక్ష్మీ నారాయణశాస్త్రి సహాయ కార్యదర్శి(మరి పదిమంది సభ్యులు ఎన్నికయ్యారు.

శ్రీ సర్వేశ్వరస్వామి భక్త బృందం గఆధ్వర్యాన జగన్నాథపురం శివాలయంలో ఈనెల 19 నుండి రుద్రయాగం జరుగుతూంది.

తణుకు

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరు బాపినీడు అధ్యక్షతన ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలు ఇటీవల జరిగాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ కరి పుల్లయ్యనాయుడు నివేదిక సమర్పించారు. శ్రీయుతులు ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, చిట్టూరు సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. బహుమతుల వంపకం జరిగింది. రాష్ట్ర ప్రథముడుగా 1559 మార్కులు(వచ్చిన హరిజన విద్యార్థి చిరంజీవి పేడేటి సత్యనారాయణ డా. తణుకు భాస్కరరావు బంగారు పతకాన్ని గెల్చుకొన్నాడు. పాఠశాల ప్రథముడుగా వచ్చిన విద్యార్థి (హరిజనుడే అంబటి వెంకటరావుకు శ్రీ మధిర కామేశ్వరరావు డిక్షనరీ బహూకరించారు. కె. వెంకటేశ్వరరావు అనే విద్యార్థికి గూడా బహుమతి లభించింది. శ్రీ తెతలి రామచంద్రరావు విద్యార్థుల తనిదండ్రుల తరపున ప్రసంగించారు. వైజ్ఞానిక ప్రదర్శనతో కార్యక్రమం ముగిసింది.

ఇటికాలకోట

ఇటికాలకోట గ్రామంలో కోయ స్త్రీలకు వయోజన విద్యా కేంద్రం ఏర్పాటైంది. ఆ సందర్భంలోని బహిరంగ సభకు బి. డి. ఫే. శ్రీ నర్రావుల వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. హెచ్. రమణారావు (యస్. యి. ఫే.(, తెనాలి బసవలింగం, శ్రీమతి ఎమ్మీ ఆగ్నేశ్ పిలిప్పన్ ప్రసంగించారు. పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి యస్. కమలాబాయి వందన సమర్పణ చేశారు.

ఈ గ్రామంలోనే కోయ స్త్రీల కొరకు నవ్వారు నేత పరిశ్రమ నెలకొల్పారు. దీన్ని పాలవరం బి. డి. ఫే. శ్రీ నర్రావుల వెంకట సుబ్బారావు ప్రారంభించారు. ప్రస్తుతం పది మంది మహిళలున్న ఈ కేంద్రం శ్రీయుతులు టి. బసవలింగం, సూర్య నారాయణ, తదితర గ్రామ సేవక, సేవికల కృషివల్ల ఏర్పడింది.

పాలకొల్లు

మున్సిపల్ హైయర్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమండూరి కృష్ణమాచార్య పదవి విరమిస్తున్న సందర్భంలో పాఠశాల విద్యార్థి సంఘంవారి సన్మానం జరిగింది. ఈ సందర్భంలో అల్పాహార విందు కూడా ఏర్పాటైంది.

సన్మాన సభకు పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ బొందాడ వెంకట్రామగుప్త అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆచార్య ఆదినారాయణ, డా. అచంట పెదగోపాలం, కె. రామదాసు, యల్. యస్. యం. రాజు, ఆర్. రామానుజులనాయుడు, బోళ్ళ వెంకట సుబ్బారావు, శ్రీమతి వంకాయల సరోజిని, శ్రీ సోడగిరి వెంకట్రావు, వి. వెంకటాచార్య, కుమారి బి. రామలక్ష్మి ప్రభృతులు ప్రధానోపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థి సంఘం తరపున శ్రీ యం. యల్. ప్రసాద్ సన్మానపత్రాన్ని, రజత పాత్రను సమర్పించారు. శ్రీయుతులు బి. వెంకటేశ్వరరావు, యస్. వెంకటేశ్వరరావు ప్రభృతులు, కానుకలు సమర్పించారు. విద్యార్థి సంఘాధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది.

చీరాల

చీరాల ఇ. యల్. టి. డి. కంపెనీ పనివారి సంఘం (యూనియన్(ఉపాధ్యక్షులు శ్రీ కన్నలక్ష్మయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిపింది. శ్రీయుతులు పి. యల్. నారాయణ బి. కమలయ్య అవుల ఖాన్, ఆంబోతుల నారాయణ, జి. రత్నం, యం. ఆశీర్వాదం ప్రసంగించారు. పుగాకు కనీస వేతనాల కమిటీవారి సిఫార్సులను ప్రభుత్వం ఆదించి ఈ సీజనుకే అమలు పరచాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పెర్కాలి

పాతపట్నం తాలూకా నడపంద్ర కేంద్రంలో ఇటీవల హరిజన, గిరిజన సమావేశం జరిగింది. ఈ సభకు శ్రీ బి. యం. రెడ్డి అధ్యక్షత వహించారు. మర్రిపాడు, మేలియాపుట్టె మొదలైన గ్రామాల్లో నివసిస్తున్న బీద హరిజన గిరిజనులకు గృహవసతి కల్పించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

విజయవాడ

విజయవాడ రవీంద్ర లలిత కళాసమితి అధ్వర్యాన వెలిదిండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన రవీంద్ర శత జయంతి ద్వితీయోపన్యాస సభకు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. శ్రీ పమాధర రామమోహనరావు ప్రసంగించారు. జాతీయగీతంతో సభ సమాప్తమైంది.

Printed and Published for Nageswara Rao Latelier (Private) Ltd., by S. Radhakrishni at the Andhra Patrika Press, 7 & 7 Thambu Chetty Street, Madras-1, Editor S. Sambhu Prasad. Phone Madras 7544 & 21747, Hyderabad 8168.

మంగళగిరిలో లారీ ప్రమాదం

పోలీసులకు గాయాలు

మంగళగిరి, ఫిబ్రవరి 25 : మంగళగిరి పోలీసు స్టేషనుకు చెందిన కానిస్టేబులు శ్రీ ప్రకాశంకు నిన్న రాత్రి ఆంజనేయస్వామి గుడి వద్ద లారీ ఢీకొనటం మూలాన బలమైన గాయాలు తగిలాయి.

ఈ ఆంజనేయస్వామి గుడి మంగళగిరి—పెదవడ్లపూడి మార్గంలో (పట్టంలోనే) ఉంది. క్షతగాత్రుని గుంటూరు హాస్పిటల్‌లో చేర్చగా అక్కడ అతడు మరణించాడని తెలిసింది. మంగళగిరి పోలీసులు లారీని స్వాధీనపర్చుకొని, డ్రైవరును నిర్బంధంలోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

* * *

మంగళగిరి మండల కాంగ్రెసు నిన్న శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమై అధ్యక్ష పదవికి శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య సమర్పించిన రాజీనామాను ఆమోదించింది. (స్వ. వి)

కాళహస్తిలో అగ్నిప్రమాదం

మిడిల్ స్కూలు పాకలు దగ్ధం

కాళహస్తి, ఫిబ్రవరి 27 : ఇక్కడ కొత్తపేట వీధిలో అగ్నిప్రమాదం సంభవించింది. జిల్లా పరిషత్తు మిడిల్ స్కూల్ పూరిపాకలకు నిప్పు అంటుకుని పూర్తిగా కాలిపోయాయి. కొన్ని బల్లలు కూడా గాలిపోయాయి.

ఈ ప్రమాద నివారణకు అగ్నిమాపక దళాన్ని పంపమని ఇక్కడి తాసిల్దారు తిరుపతిలోని అగ్నిమాపక దళం వారికి తంతి ఇవ్వగా, కలక్టరు ఉత్తరువులేనిదే, వేరే పురపాలక సంఘ ప్రాంతానికి వెళ్లకూడదనే ఉత్తరువులు వున్నందున, వారు రాలేదని తెలుస్తున్నది. కాళహస్తిలో అగ్నిమాపక దళ కేంద్రాన్ని ఏర్పాటు చేసేవరకు తిరుపతి దళంవారు వచ్చి సహాయపడేటట్టు ఏర్పాటు జరగాలని స్థానికులు కోరుతున్నారు. (స్వ. వి)

రాజమండ్రిలో ప్రమాదం:

35 గృహాలు మంటలపాలు

రాజమండ్రి, ఫిబ్రవరి 28 : ఆలూర్కు తోటలోని నరసింహారావుపేటలో మొన్న అగ్నిప్రమాదం సంభవించింది. 35 కార్మిక నివాసాలు దగ్ధమైనాయి. అగ్నిమాపకదళం వారు ప్రమాద స్థలాన్ని చేరుకున్నా, ఇరుకు సందులవల్ల, గాలి విపరీతంగా వీస్తున్నందున పెచ్చు నష్టం సంభవించింది. ఆ ప్రాంతం కౌన్సిలరు శ్రీ చేరి ముత్యాలురెడ్డి అగ్ని బాధితులకు తగిన సౌకర్యాలు కలిగించారు. (స్వ. వి.)

రెండవ వారము సెలెక్ (మద్రాస్)
రోజు 2-45; 6-15; & 9-15 లకు
శంఖు ఫిలింస్
నమ్మిన బంటు (తెలుగు)
నటీనటులు:
ఎ. నాగేశ్వరరావు; ఎస్. వి. రంగారావు; కేలంగి; గుమ్మడి; సావిత్రి మరియు గిరిజ.
దైరక్షను: ఎ. సుబ్బారావు. ప్రొడ్యూసరు: వై. వి. చౌదరి.
రాష్ట్రపతిచేత వెండిపతకమునుపొంది, 1960లో ప్రసిద్ధిచెందినచిత్రము
ఆదివారము ఉ॥ 10 గంటలకు
అందనాల్ (అరవము)